పూడికతీత పనులను వేగవంతం చేయాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

వేగవంతంగా డిసిల్టేషన్ పూడికతీత పనులను పూర్తిచేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. క్షేత్రస్థాయి తనిఖీల్లో భాగంగా సోమవారం కమీషనర్ పోతన రోడ్డు ప్రాంతంతో పాటు బల్దియా ఇండోర్ స్టేడియం వెనుక వైపు ప్రాంతం, మ్యూజికల్ గార్డెన్ వైపు గల నాలాను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో వేగంగా పూడిక తీత పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పెద్దమ్మ గడ్డ ప్రాంతంలోని పాలెం పాఠశాలను సందర్శించి పనులు కొనసాగుతున్న తీరును హెడ్‌మాస్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. వేగంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజయ్య, డీఈ రవికుమార్, ఏఈ రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో కానరాని మౌలిక వసతులు

- అందుబాటులో లేని పోలింగ్ కేంద్రాలు
- ఇబ్బందులు పడ్డ పట్టభద్రులు
- పోలింగ్‌ను పరిశీలించిన బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని సుందరయ్య నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో 3, 14వ డివిజన్ల పరిధిలోని పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని కాశిబుగ్గలోని వివేకానంద జూనియర్ కళాశాల, శివనగర్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి మౌలిక సౌకర్యాలు కల్పించక పోవడంతో ఓటర్లు అనేక ఇబ్బందులు పడ్డారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీసం మంచినీటి సౌకర్యం కూడా కల్పించలేకపోయారు.

అందుబాటులో లేని పోలింగ్ కేంద్రాలు

సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలు అందుబాటులో లేక చాలామంది ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ఏనుమాముల, పైడిపల్లి, ఆరెపల్లి, కొత్తపేట గ్రామాలకు సంబంధించిన ఓటర్లను వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఏవీవీ కాలేజ్, ఇస్లామియా కాలేజీ పోలింగ్ కేంద్రాలలో వేయడంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు వేసిన వారు ఈసారి కూడా అప్లై చేసుకున్నప్పటికీ తమకు ఓటు హక్కు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఓటింగ్ సరళిని పరిశీలించిన రాకేష్‌రెడ్డి

పట్టభద్రుల బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి సోమవారం వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో కలిసి కాశిబుగ్గ వివేకానంద కాలేజ్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో మాట్లాడి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నరు.





పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ లోని పలు పోలింగ్ కేంద్రాలను వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ప్రావిణ్య సోమవారం సందర్శించారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా వరంగల్ ఏవివి డిగ్రీ, పిజి కాలేజ్ లో ఏర్పా టుచేసిన ఆరు పోలింగ్ కేంద్రాలలో కల్పించిన వస తులను పరిశీలించారు. ఓటర్ల సరళి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్ల గురించి అధికారులను పోలీసులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. కలెక్టర్ వెంట స్థానిక తహశీల్దార్ ఇక్బాల్ ఉన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-కమలాపూర్



60ఏండ్లు దాటిన వృద్దులకు మండలంలోని కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్‌గౌడ్ తెలి పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెడ్‌క్రాస్ యూనిట్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది వెంకట నారాయణగౌడ్ పాల్గొని ఉచిత మెడికల్ క్యాంపులో వద్దులకు ఉచితంగానే పరీక్షలు నిర్వహించి మందులు కూడా పంపిణీ చేయ నున్నట్టు తెలిపారు. వృద్ధులు ఆధార్ కార్డు వెంట తీసుకొని రావాలని, అనుభవజ్ఞులైన వైద్యులచే ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ ఉంటుందని తెలిపారు.

ప్రణవ్‌బాబుపై ఆరోపణలు మానుకోవాలి

కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి

నవతెలంగాణ కమలాపూర్



హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్‌బాబుపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లి రాజిరెడ్డి అన్నారు. జమ్మికుంట మండలంలో కొంద ˊరు కాంగ్రెస్ లీడర్లు పని గట్టుకొని హుజు రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్‌బాబుపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు.

లైసెన్స్ లేని వాహనదారులకు జరిమానా

నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ నలుగురు వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీంˊస్వామి రూ.6వేల జరిమాన విధించి నట్లు వరంగల్ ట్రాఫిక్ పోలీసులు వెల్ల డించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 27 మందికి రూ.36,600ల జరిమాన విధించినట్లు వారు తెలిపారు.

పట్టభద్రుల ఎన్నికలు ప్రశాంతం







ఉత్సాహభరితంగా పోలింగ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గంలో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా సాయంత్రం 4గంటల వరకు 70.00 శాతం పోలింగ్ నమోదైంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 1లక్షా 68 వేల 733 మంది ఓటర్లున్నారు. వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆత్మకూరు మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, మట్టెవాడ, హన్మకొండ పోలీసు స్టేషన్ల పరిధిలోని ఇస్లామియా కాలేజీ, కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలోని పోలింగ్ స్టేషన్లను సందర్శించి పోలింగ్ సరళిని, పోలీసు బందోబస్తును పరిశీలించారు. వరంగల్, హన్మకొండ, జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాలో పోలింగ్ సరళిని కలెక్టర్లు, ఎస్పీలు స్వయంగా పరిశీలించారు.

వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టబద్రుల నియోజకవర్గంలో మొత్తంగా 4.63 లక్షల మంది ఓటర్లుండగా, ఇందులో పురుషులు 2 లక్షల 88 వేల 189 మంది, 1 లక్షా 765 వేల 645 మంది మహిళలున్నారు. ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఉమ్మడి వరంగల్‌లో వరంగల్, హన్మకొండ, జనగామ, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్దిపేట జిల్లాలుండగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఉమ్మడి నల్గొండ జిల్లాలో నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1 లక్షా 68 వేల 733 మంది పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 6 జిల్లాల పట్టభద్రుల ఓటర్లు ఇలా వున్నాయి. దాదాపు అన్ని జిల్లాల్లో 70 శాతం కంటే అధికంగా పోలింగ్ జరగడం గమనార్హం. పట్టభద్రుల ఎన్నికల్లో పట్టభద్రులు అత్యంత ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. గ్రేటర్ వరంగల్ నగరంతోపాటు నియోజకవర్గకేంద్రాలు, మండల కేంద్రాల్లో పోలింగ్ స్టేషన్ల వద్ద పార్టీల హంగామ కనిపించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు.

జిల్లా	పురుషులు	మహిళలు	మొత్తం
వరంగల్	27,038	16,774	43,812
హన్మకొండ	25,739	17,990	43,729
జనగామ	14,915	8,503	23,418
మహబూబాబాద్	22,948	11,985	34,933
ములుగు	6,587	3,719	10,306
భూపాలపల్లి	8,000	4,535	12,535
మొత్తం	1,05,227	63,506	1,68,733

జిల్లా	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం	పోలింగ్ శాతం
వరంగల్			0	31,032	70.83
హన్మకొండ	18,715	12,426	0	31,141	71.21
జనగామ	10,641	6,125	1	16,767	71.60
ములుగు	4,975	2,702	0	7,666	74.54
మహబూబాబాద్	15,850	8,435	0	24.285	69.52
భూపాలపల్లి	5,466	3,223	0	8,669	73.00
మొత్తం	55,647	32,911	1	88,528	

ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు

వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్లు పి. ప్రావీణ్య, సిక్తా పట్నాయక్ హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో, పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో పాటు బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హన్మకొండ ప్రశాంత్‌నగర్ తేజస్వీ స్కూల్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కెయు లా కాలేజీలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఓటు వేశారు.

హైదారాబాద్ నుంచి తరలివచ్చిన పట్టభద్రులు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. శాసన మండలి ఉప ఎన్నికల్లో పట్టభద్రులు ఓటును నమోదు చేసుకోవడానికి కొంతమంది అనాసక్తి చూపినప్పటికీ, ఓటరు జాబితాలో నమోదు చేసుకున్న పట్టభద్రులు మాత్రం ఓటు వేసేందుకు కొంతమేరకు ఆసక్తి చూపినట్లు పోలింగ్ సరళిని పరిశీలిస్తే తెలుస్తుంది. వరంగల్ డివిజన్ మొత్తం 29955 పట్టభద్రులు ఓటర్ లిస్టులో పట్టభద్రుల ఓట్లను నమోదు చేసుకున్నారు. నర్సంపేట డివిజన్లో మొత్తం 13,857 పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు. వరంగల్ జిల్లాలో మొత్తం 43,816 పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు. ఉదయం ఎనిమిది గంటలకు ఓట్లు వేయడం ప్రారంభం కాగా ఉదయం 10 గంటలకు వరంగల్ డివిజన్ మొత్తం 12.17 శాతం, 12 గంటలకు 30.18 శాతం, మధ్యహ్నం రెండు గంటల వరకు 50.06 శాతం, నాలుగు గంటలకు 70. 83 శాతం పోలింగ్ నమోదు అయినది.

పర్వతగిరి : మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 1300 ఓట్లు పోల్ కాగా 74.28శాతం పోలింగ్ నమోదు అయినట్లు సెక్టార్ ఆఫీసర్ శంకర్ తెలిపారు. ఈ పోలింగ్ సరళిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. వర్ధన్నపేట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఏసిపి అంబటి నరసయ్య తెలిపారు.

ఖానాపురం : మండలంలో సోమవారం వరంగల్-నల్గొండ-ఖమ్మం ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉపఎన్నిక ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4గంటలకు ముగిసింది. ఎన్నికలలో పట్టభద్రులు భారీ సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం రెండు పోలింగ్ కేంద్రాలలో కలిపి 75.8 శాతం ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో జరిగే ఎన్నికల సరళిని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి కార్యకర్తలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వారి వెంట మండల ఎమ్మెల్సీ ఇంచార్జ్ షేక్ మస్తాన్, ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, దేవినేని వేణు కష్ణ, వెంకన్న, సుమన్, తదితరులు ఉన్నారు.

నెక్కొండ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నెక్కొండలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ సాగింది. నెక్కొండ మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాల్లో పట్టబద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మొత్తంగా 1549 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 72శాతం పోలింగ్ నమోదైంది.

దుగ్గొండి : ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలో పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ క్రమంలో ఓ పట్టభద్రులు హైదరాబాద్ నుంచి ఓటు వేసేందుకు పోలింగ్ బూత్‌కు చివరి నిమిషంలో చేరుకోగా ఆయనకు అధికారులు అనుమతి ఇవ్వలేదు. 73శాతం పోలింగ్ నమోదైంది.

గీసుగొండ : మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తమ ఓటు హక్కును పట్టభద్రులు వినియోగించుకున్నారు. మండలం మొత్తం 80శాతం పోలింగ్ నమోదయింది. పోలింగ్ కేంద్రాన్ని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ పరిశీలించారు.

రాయపర్తి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. సోమవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటు వినియోగించుకునే అవకాశం ఉండగా అధికారులు క్యూలో ఉన్నవారికి ఓటేసే అవకాశం కల్పించారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ముగియడంతో బ్యాలెట్ బాక్సులను వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూంలకు తరలించారు. మొత్తం 52 మంది అభ్యర్థులు తమ అదష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.


లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్‌కు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు

ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. సోమవారం న్యూ ఢిల్లీ నుంచి భారత ఎన్నికల కమిషన్, ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు గ్యనేష్ కుమార్, డాక్టర్ సుక్‌బీర్‌సింగ్‌సందులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశం జరిగింది. హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ప్రకటించే కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందన్నారు. దీనికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఫలితాలు వెలువడించేందుకు మీడియాకు ప్రత్యేక పాయింట్ ఏర్పాటు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మంచి ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు ప్రత్యేక కౌంటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్‌కు ఈవీఎం యంత్రాల తరలింపుకు అవసరమైన మేర సిబ్బంది ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించే ప్రతి సిబ్బందికి వారు నిర్వహించాల్సిన విధులపై సంపూర్ణ శిక్షణ అందించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్‌ల ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేక టేబుల్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వివిప్యాట్ లెక్కింపుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్లో అవసరమైన మేర కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి టేబుల్ వద్ద ప్రత్యేక బందాలను నియమించాలని సూచించారు. కౌంటింగ్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరగాలని ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ పాల్గొన్నారు.





పోలింగ్ కేంద్రాల్లో తీన్మార్ మల్లన్న పరిశీలన

నవతెలంగాణ-హసన్‌పర్తి

వర్ధన్నపేట మండల పరిధిలో సోమవారం జరిగిన ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్ట భద్రుల పోలింగ్ సరళి గురించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పరిశీలించారు. ఈ సందర్భంగా మండల, గ్రామ స్థాయి నాయకులను కలిసి పోలింగ్ సరళి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ మారనేని రవీందర్‌రావు, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షుడు మహిషాసురేష్, వర్ధన్నపేట టౌన్, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సిపిని మార్యాదపూర్వకంగా కల్సిన ట్రైనీ ఐఎఫ్ఎస్

నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ నగర పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాను సీపీ కార్యాలయంలో సోమవారం ట్రైనీ ఐఎఫ్ఎస్ అధికారి దొంతుల రేవంత్‌చంద్ర మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మూడు రోజుల శిక్షణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంకు వచ్చిన ట్రైనీ ఐఎఫ్ఎస్ అధికారికి వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధి పోలీసుల పనితీరును వివరించారు. మూడు రోజుల శిక్షణలో భాగంగా ట్రైనీ ఐఎఫ్ఎస్ అధికారి కమిషనరేట్ కార్యాలయంలో పలు విభాగాల్లో శిక్షణ పొందనున్నట్లు సీపీ తెలిపారు. ఇందుకు పోలీసు సిబ్బంది పూర్తి సహాయసహకారాలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

కొండగట్టుకు పాదయాత్ర

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన హనుమాన్ మాల వేసిన భక్తులు ఇరుముడి కట్టుకొని రామ నామం జపిస్తూ కొండగట్టు అంజన్న దేవాలయానికి పాదయాత్రను బయలుదేరారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని హనుమాన్ భక్తిశ్రద్ధలతో పూజించి రామజపం చేశారు.ఎలుకుర్తి గ్రామంలో ఒక పండుగ వాతావరణం నెలకొంది.

రమాబాయి అంబేద్కర్ వర్ధంతి

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పత్తిపాక గ్రామంలో పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం రమా బాయి అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షులు నాగుల పవన్‌కళ్యాణ్ ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌ను చదివించేందుకు ఒక పూట తింటూ మరో పూట పస్తులు ఉండి, ఆ డబ్బులను అంబేద్కర్ చదువు కోసం పంపేదని అన్నారు. కొడుకు యశ్వంత్ అనారోగ్యంతో చనిపోయే పరిస్థితుల్లో కూడా అంబేద్కర్‌ను చదివించిన మహనీయురాలు రమాబాయి అని కొనియాడారు. ప్రతి ఒక్క మహిళ రమాబాయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూలే యువజన సంఘం అధ్యక్షులు చెల్పూరి శ్రీకాంత్, ఏబిఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బాబు రజని, మిథున్, చిన్ను, జయ, శ్యామల, పాపయ్య పాల్గొన్నారు.

డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి

మండల వ్యవసాయాధికారి గంగా జమున

నవతెలంగాణ-శాయంపేట

విత్తన లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి కె. గంగాజమున అన్నారు. మండల పరిధి గ్రామాలలోని విత్తన షాపులను సోమవారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానకాలం 2024 సంవత్సరానికిగాను విత్తనాలు కొనుగోలు చేసే ముందు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. విత్తనాల కొనుగోలుకు సంబంధించిన బిల్లు, రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని, పంట కాలం అయిపోయే వరకు రసీదు రైతు దగ్గర భద్రపరుచుకోవాలని సూచించారు. రసీదుపై విత్తనం యొక్క అన్ని వివరాలు ఉండాలని, విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ, కాలం ముగిసిన తేదీ ఉందో లేదో గమనించాలన్నారు. గ్రామాలలో లూజు విత్తనాలు, నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే కొనకూడదని, వెంటనే వ్యవసాయ శాఖకు సమాచారం చేరవేయాలని సూచించారు. విత్తన ప్యాకెట్



పై ఉన్న ఎమ్మార్పీ ధరకే కొనుగోలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాకేష్, అహ్మద్ రజా, శివకుమార్ పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల్లో సీపీ పరిశీలన

నవతెలంగాణ-ఆత్మకూరు

వరంగల్, ఖమ్మం, నల్గొండ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో పోలీస్ బందోబస్తుతో పాటు పోలింగ్ జరుగుతున్న తీరును సీపీ పోలిసు అధికారులతో పాటు, పోలింగ్ కేంద్రం ఎన్నికల అధికారిని అడిగి తెలుసుకున్నారు. సీపీ వెంట పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్, సీఐ క్రాంతి కుమార్, రిటర్నింగ్ అధికారి జగన్మోహన్‌రెడ్డి, ఆర్ఐ రవీందర్ పాల్గొన్నారు.

శాయంపేట : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసినట్లు పరకాల ఏసిపి కిషోర్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ఆయన సందర్శించి పరిశీలించారు.



మట్టి అక్రమ రవాణాదారులపై కేసు నమోదు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని ధర్మారం గ్రామ శివారులోని గార్ల చెరువులో అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పరకాల సీఐ రవిరాజు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామానికి చెందిన పగిడోజు శీను, ధర్మారం గ్రామానికి చెందిన నక్క ఎర్రన్న, బోయిన మల్లేష్, ఆకుల రాజ మహేందర్, కంఠాత్మకూర్ గ్రామానికి చెందిన బుస బన్నీ, పంబాల రాజులపై కేసు నమోదు చేసి జేసీబీ, ట్రాక్టర్లను సీజ్ చేసినట్టు సీఐ తెలిపారు.



స్నేహితుల కుటుంబాలకు ఆర్థిక చేయూత

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఇటీవల కాలంలో వివిధ కారణాలతో మతి చెందారు. చిన్ననాటి మిత్రుల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని తెలుసుకున్న మిత్రులు సోమవారం లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందించారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వడ్డేపల్లి ప్రసాద్, రేమిడి మల్లారెడ్డి, రేమిడి శ్రీధర్, ఆకుల తిరుపతి, వెల్ది కపిల్, మిరియాల కుమార్, వంగరి భాస్కర్, మస్నా శంకర్, మంత్రు రాజు, పాండవుల యుగేందర్, చుక్క కమలాకర్, పరికి రమేష్, మంద కుమారస్వామి, ప్రకాష్, రఘు పాల్గొన్నారు.

మే 31వరకు ఇంటర్ అడ్మిషన్లకు గడువు

నవతెలంగాణ-శాయంపేట

ఎస్సీ గురుకులాల సొసైటీ పరిధిలోని నాన్ సీఈవో విద్యాలయాల్లో 2024- 25 విద్యా సంవత్సరానికి జూనియర్ ఇంటర్మీడియట్ లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి ఈనెల 31వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సుభాషినిదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకులాల సొసైటీ కార్యదర్శి సీతాలక్ష్మి ఆదేశాల మేరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 31 వరకు గురుకుల సొసైటీ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, ఒకేషనల్ కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తు రుసుము కింద ఆన్లైన్లో 100 రూపాయలు చెల్లించాలని సుభాషిని దేవి తెలిపారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-శాయంపేట

కుమార్తె పెళ్లికి తెచ్చిన అప్పు తీర్చలేక మనస్థాపం చెంది మద్యం మత్తులో గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకోగా చికిత్స పొందుతూ సోమవారం మరణించినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... మండలంలోని గట్లకానిపర్తి గ్రామానికి చెందిన పెద్దపెల్లి రవీందర్ (44)వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతనికి ఒక కూతురు, కుమారుడు సంతానం కాగా, కుమార్తె పెళ్లి చేయగా రూ.10లక్షల రూపాయల వరకు అప్పు అయినట్లు తెలిపారు. అప్పు ఎలా తీర్చాలో తెలియక మద్యానికి బానిస అయ్యాడు. తన భార్య శ్రీదేవి ఎంత చెప్పినా వినకుండా మద్యం మత్తులో ఆదివారం మధ్యాహ్నం ఇంటి వద్ద గడ్డి మందు తాగగా, కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కి తీసుకువెళ్లారు. చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు. రవీందర్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.

ఘనంగా నెహ్రూ వర్ధంతి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, పోతు కృష్ణమూర్తి, మల్లాజి, నాయకులు చిందం రవి, రాజ్ కుమార్, సాంబయ్య భాస్కర్, సుధాకర్ రావు, కుమారస్వామి పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక







నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన 92 ,93, 94, 95 పోలింగ్ బూత్‌ల్లో పట్టభద్రులు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. వేసవి దృష్ట్యా పట్ట భద్రులకు ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో తాగునీరు, మెడికల్ సౌకర్యం, టెంటు, కుర్చీలను అధికారులు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఎన్నికల అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

శాయంపేట : వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు శాయంపేట మండలంలో ప్రశాంతంగా ముగిసాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు రెండు పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. 1908 ఓటర్లకు గాను 1471 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 77.09శా ఓటింగ్ జరిగినట్లు తహసిల్దార్ సుభాషిని తెలిపారు.

వేలేరు : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ కేంద్రంలో పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 79.46గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రంలో తహసీల్దార్ కోమి, వేలేరు ఎస్సై డి హరిత, వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లుతో పాటు పోలీస్, రెవెన్యూ సిబ్బంది, ఆశాలు, బిఎల్‌వోలు పోలింగ్ సిబ్బంది తమ విధులు నిర్వహించారు. అధికారుల పర్యవేక్షణలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. వేలేరు జెడ్పీహెచ్ఎస్‌లో 2006-07 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన బాల్య మిత్రులు ఓటు హక్కు వినియోగించుకుని చిన్ననాటి జ్ఞాప కాలను నెమరు వేసుకున్నారు. ఓటు హక్కు విని యోగించుకున్న వారిలో మహేందర్, మధు, రమా దేవి, శ్రీకాంత్, రాకేష్, రాజు, కీర్తిపాల్గొన్నారు.

నడికూడ : ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో మండలంలోని 14గ్రామాల యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును విని యోగించు కున్నారు. పోలింగ్ శాతం 72.24గా నమోదయిందని అధికారులు తెలిపారు.

ఆత్మకూరు : మండల వ్యాప్తంగా 16 గ్రామాల్లో 1890 పట్టభద్రులు ఉండగా అందులో పురుషులు 944మహిళలు 548తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 89 వ బూత్ 718 ఓట్లు పోలయ్యాయి, 90బూత్‌లో 774 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 1492 78.6 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జగన్ మోహన్‌రెడ్డి తెలిపారు. సీఐ క్రాంతి కుమార్ అద్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

దామెర : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠ శాలలోని పోలింగ్ స్టేషన్ 91లో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటు వినియో గించుకున్నారు. పోలింగ్ సరళిని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వేర్వేరుగా పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై కొంక అశోక్ బందోబస్తు నిర్వహించారు.

శాయంపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి పోలింగ్ సరళిని సోమవారం వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి సందర్శించి పరిశీలించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులను కలిసి ఎన్నికల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి మోహిబోద్దీన్, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, ఎంపిటిసి మేకల శ్రీనివాస్, గడిపే విజయ విజయ్ కుమార్, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, మాజీ సర్పంచులు అరికిళ్ల ప్రసాద్, దుంపల శ్రీలత మహేందర్ రెడ్డి, నాయకులు ఆదిరెడ్డి, త్రిపురాల శ్రీనివాస్, దాసి శ్రావణ్, రమేష్ పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 55,56, డివిజన్ల పరిధిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా పోలింగ్ సరళిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట హసన్‌పర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, కనపర్తి కిరణ్, కనపర్తి రాజు పల్లె దయాకర్ చల్ల, మారుపాటి వంశీ రెడ్డి, వీరమల్ల రంజిత్ రెడ్డి, 55వ, 56వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలో జరుగుతున్న ఎన్నికల సరళిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరిశీలించారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తలకు పలు సూచనలు సలహాలను అందించారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, నీరుకుళ్ల మాజీ సర్పంచ్ అర్షం బలరాం, కోత్త గట్టు మాజీ సర్పంచ్ నరేష్, టౌన్ పార్టీ అధ్యక్షులు పాపాని రవీందర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం

మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టపద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని, బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమనిమాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ధీమా వ్యక్తం చేశారు. హన్మకొండ బాలసముద్రంలోని 30వ డివిజన్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఓటర్లకు పోల్స్ చిట్టీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 30డివిజన్ ఇన్‌చార్జి, బిల్డర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి, డివిజన్ అధ్యక్షులు పొడిశెట్టి అనిల్, పత్తి సంపత్‌రెడ్డి, సౌరం రఘు, లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి, 30వ డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నడికూడ : వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్ట భద్రుల ఉప ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపు కోసం సోమవారం నడికూడ మండల కేంద్రాలలోని ఆ పార్టీ నాయకులను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కలిసి పలు సూచనలు చేశారు. అనంతరం ఓటింగ్ సరళిని పరిశీలించారు. అంతకుముందు ఉదయమే కాకతీయ యూనివర్సిటీ



విశ్వ విద్యాలయ న్యాయ కళాశాల భవనంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఆయా గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిరి స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

స్టేట్ రికార్డ్ సేవ సంస్థ కార్యదర్శి కుసుమ కవిత

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ కార్పొరేషన్ పరధిలో పదో డివిజన్లో సిద్దేశ్వర కాలనీ పద్మాక్షమ్మ గుట్ట ప్రాంతంలో సోమవారం సిరి సేవ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డాక్టర్, పరికి సుధాకర్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొందిన అభ్యర్థులకు మూడు నెలలు టైలరింగ్ శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ రికార్డ్ సేవ సంస్థ కార్యదర్శి కోఆర్డినేటర్, కుసుమ కవిత, నిమ్మల శ్రీనివాస్, డాక్టర్ కుమారస్వామి హాజరై మాట్లాడారు. మూడు నెలలు శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులందరికీ ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో మహిళలు అనూష, దేవి,



స్వప్న, యాజలక్ష్మి, జయలక్ష్మి, టీచర్ భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మవిశ్వాసం పెంచుకోవాలి



ఎంపీటీసీ బత్తిని రజని

నవతెలంగాణ-శాయంపేట

మహిళలు స్వయంకృషితో ఆత్మవిశ్వాసం పెంచుకొని ముందుకు సాగాలని ఎంపీటీసీ బత్తిని రజని సత్యనారాయణ అన్నారు. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, మహిళా సాధికారత ఆధ్వర్యంలో భాగంగా ఫీల్డ్ ఫెసిలిటర్ కల్పన 20మంది మహిళలకు జన శిక్షణ సంస్థాన్ సహకారంతో మూడు నెలల టైలరింగ్ నేర్పించి, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా బలోపేతం కావాలని, అందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నారు. కుట్టు శిక్షణ పొందిన పత్తిపాక మహిళా సంఘం సభ్యులకు జీవనోపాధి కోసం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కుట్టుటకు ఉపాధి కల్పించడం జరిగిందని కల్పన తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేఖ మండల సమాఖ్య మహిళా స్వశక్తి యూనిఫామ్ కుట్టుమిషన్ కేంద్రం రేణుక, మాజీ ఉపసర్పంచ్ బోడకుంటి సురేందర్, ఫీల్డ్ ఫెసిలిటర్స్ వంశీ, భానుమతి, ధనలక్ష్మి, సునీల్, తిరుపతి, గౌస్, ప్రశాంత్, మహిళలు పాల్గొన్నారు.


ఓటు హక్కు వినియోగించుకున్న జడ్జి

నవతెలంగాణ-పరకాల

నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో సోమవారం సీనియర్ జడ్జి బొచ్చు సుజయ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.స్థానిక పట్టభద్రులతో కలిసి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో క్యూ లైన్‌లో నిలబడి ఓటు వేశారు. అనంతరం చిన్ననాటి మిత్రులతో కలిసి పరకాల ప్రాంత పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. పరకాల పట్టణానికి చెందిన సివిల్ జడ్జి సుజై ప్రస్తుతం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో జడ్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జడ్జి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు ఆనంద్, చంద్రమౌళి, జితేందర్, న్యాయవాది వంటేరు రాజమౌళి ఉన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీపీ

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో సోమవారం జరిగిన వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి తన ఓటు హక్కు వినియో గించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులందరూ స్వచ్ఛందంగా వచ్చి ఓటుహక్కు వినియోగించుకోవడం అభినందనీయమనీ కొనియాడారు.

ఓటేయడం మన బాధ్యత

నవతెలంగాణ-సుబేదారి

ఓటేయడం మన బాధ్యత అని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పాలకవర్గ సభ్యులు, హనుమకొండ టిఎన్జీవోస్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్ అన్నారు. హనుమకొండలోని పోలింగ్ స్టేషన్‌లో పుల్లూరు వేణుగోపాల్ దంపతులు ఉదయాన్నే క్యూలో నిలబడి ఓటేసి ఓటు హక్కు ప్రాధన్యతను, ఓటర్లలో చైతన్యం నింపారు.

పట్టభద్రునిగా ఓటు వేయడం కొత్త అనుభూతినిచ్చింది

కేయు విద్యార్థి నాయకులు విజయ్ కుమార్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బ్యాలెట్, ప్రాధాన్యత పోలింగ్ ప్రక్రియలో ఓటేయడం మొదటి సారి ఓటు వేయడం కొత్త అనుభూతినిచ్చిందని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయ కుడు పిన్నింటి విజయ్ కుమార్, సింధు దంపతులు అన్నారు.హను మకొండ జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
మంగళవారం | మే 28, 2024 | www.navatelangana.com

వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణ

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వరంగల్-ఖమ్మం-నల్గొండపట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ కంట్రోల్ రూమ్‌లో వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల పోలింగ్ సరళిని సోమవారం అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్‌లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- రైతు సంఘం మండల కార్యదర్శి సముద్రాల రాజు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రైతు సంఘం మండల కార్యదర్శి సముద్రాల రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రైతు సంఘం కార్యాలయంలో మండల కమిటీ సమావేశం బూర్ల యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా మండల కార్యదర్శి సముద్రాల రాజు మాట్లాడుతూ వానాకాలం వ్యవసాయ సాగుకోసం రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, నాణ్యమైన 24గంటల కరెంటు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు అధిక పంట పండించి, దేశ ప్రజలకు తిండి గింజలు అందించడానికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలని, రైతులకు ఏలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలనికోరారు.ఈ కార్యక్రమంలో జీడి ఆశీర్వాదం, మహంకాళి నాగరాజు, గుర్రం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

డివిజన్ కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. కాళహస్తి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 31వరకు గురుకుల సొసైటీ వెబ్ సైట్ www.tsrwreis.ac.inలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, ఒకేషనల్ గ్రూపులల్లో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు.



మృతిడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన గట్టగల్ల కరుణాకర్ కుటుంబాన్ని సోమవారం జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటుగా పార్టీ మండలాధ్యక్షులు కొల్లూరి నర్సింహులు (శివ), గ్రామ శాఖ అధ్యక్షులు బూట్రెడ్డి రాజా రవీందర్ రెడ్డి, దుసరీ గణపతి, జంపన్న, బుషీగంపల అంజనేయులు, మెంతేన కిష్టయ్య తదితరులు ఉన్నారు.

చిన్నారిపై వీధి కుక్కల దాడి

నవతెలంగాణ-లింగాలగణపురం



చిన్నారిపై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచిన సంఘటన సోమవారం మండలంలోని కొత్తపెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన మరాటి ఆంజనేయులు కుమారుడు చిన్నారి పై మూడు వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. స్థానికులు బాలుడిని జనగామ ఏరియా ఆసుత్రికి తరలించారు. గ్రామంలో వీధి కుక్కలతో ప్రజలు తీవ్రభయభ్రాంతుల గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ అధికారులు కుక్కలపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



గ్రూపులతో సతమతమవుతున్న చెల్లమ్మ ఇందిర

- మాజీ ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం

కాంగ్రెస్‌లోని మూడు గ్రూపులతో చెల్లెమ్మ ఇందిరా సతమతమవుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల భాగంగా పోలింగ్ సరళిని పరిశీలించి బీఆర్ఎస్ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేవుడు లాంటి వ్యక్తి మాజీ సీఎం కేసీఆర్‌కి నమ్మకద్రోహం చేసిన కల్తీ కులం కడియం శ్రీహరి కల్తీ మతం కావ్యలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. కొత్త కాంగ్రెస్ పార్టీ పాత కాంగ్రెస్ పార్టీ టిడిపి కాంగ్రెస్ పార్టీతో తమ చెల్లెలు ఇందిరా తీవ్ర ఇబ్బందులు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన రాకేష్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీవారి, విష్ణు, నాయకులు యాదగిరి, రాజు, విజయ్, వీరన్న, వెంకట్ రెడ్డి, భాగ్యలక్ష్మి, రవి, నర్సయ్య పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

- జిల్లాలో 76.28 పోలింగ్ శాతం నమోదు
- 17,863 మంది ఓటు సద్వినియోగం

నవతెలంగాణ-జనగామ

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఓట్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం 8గంటలకు ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియ సాయంత్రం 4 గంటల వరకు ఎలాంటి ఘర్షణలు, గొడవలు లేకుండా ముగిసింది. ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో 76.28 శాతం ఓట్లు పోలయ్యాయి.

జిల్లాలో 17,863 మంది ఓటర్లు సద్వినియోగం....

ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో జనగామ జిల్లాలో 17,863 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు.జిల్లాలో మొత్తం 23,400 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 14 వేల 915 మంది ఓటర్లకు గాను 11,573 మంది, 8503 మంది మహిళా గ్రాడ్యుయేట్ ఓటర్లకు గాను 6289 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. అలాగే జిల్లాలో ఒక్కరు థర్డ్ జెండర్ ఓటర్ ఉండగా తమ ఓటును వేశారు.

ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతం...

జిల్లాలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని జనగామ స్టేషన్‌ఘన్పూర్ డివిజన్లలో మొత్తం 27 పోలింగ్ స్టేషన్లో ఉండగా వాటిలో జనగామ పట్టణానికి చెందిన ఏబీవీ హైస్కూల్, ప్రేస్టియన్ పాఠశాలలో ఓటర్లు గంటల తరబడి క్యూలైన్లో వేచి చూడవలసి వచ్చింది. దీంతో చాలా మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు విసుక్కతో తిరిగి వెళ్లి సాయంత్రం 3 గంటల తరువాత వచ్చి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. డీసీపీ సీతారాం ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.





ప్రశాంతంగా ముగియడం సంతోషం : కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉపఎన్నికలు ప్రశాంతంగా పూర్తి కావడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ అన్నారు. అందుకు సహకరించిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

స్టేషన్‌ఘనపూర్ : వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న పట్టభద్రలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 52 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, మండల కేంద్రంలో మొత్తం 2,036 మంది ఓటర్లు ఉండగా 1,597 ఓటు హక్కు వినియోగించుకున్నారని, 78 శాతం పోలింగ్ అయినట్లు ఆర్డీఓ డీఎస్ వెంకన్న తెలిపారు.

లింగాలఘనపురం : ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా సోమవారం లింగాలఘనపురం జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కొడకండ్ల : పటభద్రుల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మండలంలో 32వ బూత్‌లో 1315 పట్టభద్రుల ఓట్లు ఉండగా 921 ఓట్లతో 70 శాతం ఓట్లు పోలయ్యాయి. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, కొడకండ్ల ఎస్సై శ్రవణ్ కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

బచ్చన్నపేట : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా మండల కేంద్రానికి చెందిన ఉమా మెడికల్ అండ్ జనరల్ స్టోర్ యజమాని పులిగిల్ల పాండురంగం తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటు హక్కును తాను బాధ్యతగా వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు.

పంట రుణాలు ఏకకాలంలో మాఫీ చేయాలి

- ఎన్నికల హామీలను అమలు చేయాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ.జంగారెడ్డి

నవతెలంగాణ-జనగామ

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు పంట రుణాలు ఏకకాలంలో మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ.జంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం ప్రజా సంఘాల కార్యాలయంలో జనగామ జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసి భూమాతగా ప్రకటించిన ధరణిలోని లోపాలను సరి చేయాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి భూ సమస్యలపై గల లోపాలను సవరించి అందరికి పాస్‌పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ రికార్డులలో కౌలు రైతుల పేర్లు, వాస్తవ సాగుదారుల పేర్లు నమోదు చేయుటకు రెవెన్యూ రిజిస్టర్‌లలో కాలంను ఏర్పాటు చేయాలన్నారు. వాస్తవ సాగుదారుల పేర్లు నమోదు చేసే 2011 కౌలు చట్టాన్ని అమలు చేయాలని కోరారు. సాగుదారులందరికి ప్రభుత్వం ప్రకటించిన రూ.12500 సబ్సిడి ఇవ్వాలన్నారు.

గత రాష్ట్ర ప్రభుత్వం 2020 సంవత్సరం నుండి కేంద్ర పిఎం ఫసల్ బీమా పథకం నుండి విరమించుకుందని గుర్తు చేశారు. అప్పటినుండి రాష్ట్ర రైతులకు ఎలాంటి పరిహారం రావడం లేదన్నారు. ఏటా రూ.5,000 కోట్ల విలువ గల పంట నష్టం కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని రూపొందించి, ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి పంటల పరిహారం ఇవ్వాలన్నారు. ఇందుకు పథకాన్ని రూపొందించాలని కోరారు. ప్రాధాన్యత క్రమంలో సాగునీటి పథకాలను పూర్తి చేయాలన్నారు. అదే విధంగా కాళేశ్వరం సహా భారీ ప్రాజెక్టులలో జరిగిన అవినీతిని హైకోర్టు జడ్జి ద్వారా విచారణ జరిపించి నేరస్తులను శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వ్యవస్థీకృతంగా కల్తీ విత్తనాల



వ్యాపారం సాగుతుందని, ఏటా 4.5 లక్షల ఎకరాలలో పంటలు దెబ్బతింటున్నాయని తెలిపారు. కల్తీ విత్తనాలను పట్టుకోవడమే తప్ప నేరస్తులపై ఏలాంటి శిక్షలు లేవు, వేసి అమలు పరచడం లేదన్నారు.

అలాగే నకిలీ విత్తనాల ద్వారా నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం రాష్ట్ర విత్తన చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర స్థాయి వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణాయక కమిషన్ ఏర్పాటు చేసి అన్ని పంటలకు మద్దతు ధరలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. రూ.2లక్షల లోపు రుణాలను ఏకకాలంలో మాఫీ చేసి రిజర్వుబ్యాంక్ ఆదేశాల ప్రకారం బ్యాంకులు తమ డిపాజిట్లలో 18 శాతం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మోకు కనకా రెడ్డి, జిల్లా కార్యదర్శి భూక్యా చందు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ మీట్యా నాయక్, మంగ బీరయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఏడబోయిన రవీందర్ రెడ్డి, పయ్యావుల బిక్షపతి, కాసాని పుల్లయ్య, గండి అంజయ్య, ముఖ్య నాయకులు కాస్త జగన్, రామచక్కం తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ పేరుతో మోసం చేసిన వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల పరిధిలోని ఒక మైనర్ అమ్మాయిని ప్రేమ పేరుతో నమ్మించి, బాలికను గర్భవతిని చేసిన బోట్ల ప్రకాష్ నిందితుడిని సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్ యాదవ్, ఎస్ఐ రాజు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో సూడి గేదె మృతి

నవతెలంగాణ-మరిపెడ



విద్యుత్‌షాక్‌తో సూడి గేదె దుర్మరణం చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గాలివారి గూడెం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. సూడి గేద యజమాని చలమల్ల నరసింహారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మేతకు వెళ్లి 63 కేవీ ట్రాన్స్ఫార్మర్ వ్యవసాయ భూమి ప్రక్కన తక్కువ ఎత్తులో ఉండడం వలన ట్రాన్స్ఫార్మర్ తీగలు కిందకి ఉండడంతో షాక్ గురై మృతి చెందినట్లుగా యజమాని వాపోయాడు. గేదె విలువ దాదాపు రూ.50,000 ఉంటుందని, తనకు తగిన న్యాయం చేయాలని విద్యుత్ శాఖ వారిని రైతు కోరారు.

గుండెపోటుతో కళాశాల ప్రిన్సిపల్ మృతి

నవతెలంగాణ-తొర్రూరు



తొరూరు పట్టణానికి చెందిన ప్రిన్సిపాల్ ప్రభాకర్ సోమవారం గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తొర్రూరు మండలం పోపా అధ్యక్షుడు, దేవరుప్పుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించారు. ప్రభాకర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా కాకుండా సమాజపరంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పద్మశాలి సమాజం కోసం తొర్రూరు మండల పోపా అధ్యక్షుడిగా పేద విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేశారు. పేద విద్యార్థుల కోసం విరాళాలు సేకరించి వారి ఉన్నత చదువులకు దోహదపడ్డారు. పద్మశాలి పెద్దలు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు.



మహబూబాబాద్ జిల్లాలో పట్టభద్రుల ఎన్నికల్లో వేటు వేసిన ప్రముఖులు, పోలింగ్ దృశ్యాలు





భూమి, కూలీ, ఉపాధి రక్షణకై...
పోరాటాలు ఉధృతం

- వ్యాకాసా రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య



నవతెలంగాణ-మహబూబాబాద్

భూమి, కూలీ, ఉపాధి రక్షణకై ఉధృతమైన పోరాటాలు నిర్వహించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య పిలుపు నిచ్చారు. సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజన్న అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని జగన్నాథం భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వ్యవసాయ కార్మిక సంఘాలు వామపక్షాలు పోరాట ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని అనేక సవరణలతో కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. మన రాష్ట్రంలో 54 లక్షల జాబు కార్డులలో కోటి 20 లక్షల మంది కూలీలు పేరు నమోదు చేసుకున్నారు. డిమాండ్ కనుగుణంగా కూలీలకు పని కల్పించడం లేదు. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని జూన్ చివరి వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా కూలి పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి పెండింగ్ బిల్లులు ఉపాధి అవకతవకలపై నేటి నుండి జూన్ 6 వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ధర్నా, నిరసన కార్యక్రమాలు చేస్తామని, జూన్ 7న కలెక్టరేట్ ముందు ధర్నా, జూన్ 10న ఉపాధి రక్షణకై హైదరాబాద్‌లో జరిగే సదస్సుకు కదిలి రావాలని కోరారు.

ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజన్న, సహాయ కార్యదర్శి కుర్ర మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు బానాల రాజన్న, ఎండి యాకూబ్, కే.చంద్రకళ, సహాయ కార్యదర్శి వంగూరు వెంకటేశ్వర్లు, మహిళ కూలీల జిల్లా కన్వీనర్ రజిత, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గణేష్, జిల్లా కమిటీ నాయకులు తేలూరి వీరభద్రం, కొమ్మినేని రామేశ్వరం, బ్రహ్మచారి, మల్లయ్య పాల్గొన్నారు.



ఎర్రజెండా ఆశయ సాధనలో మైసమ్మ...

- సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

సమ సమానత్వం సాధించడం కోసం అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఎర్రజెండా ఆశయ సాధనలో శాగంటి మైసమ్మ నిరంతరం పోరాటాలు నిర్వహించారని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. 29వ వార్డులోని గుమ్మడూరులో సీపీఎం పార్టీ సభ్యురాలు చాగంటి మైసమ్మ సంతాప సభ సోమవారం స్థానిక శాఖ కార్యదర్శి మట్టే నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎర్రజెండా ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో చాగంటి మైసమ్మ ముందుండే వారన్నారు. వ్యవసాయ కూలీల కోసం,మహిళలపై జారుతున్న దాడులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఎర్రజెండా అంటేనే పోరాటం, ఎర్రజెండా అంటేనే కష్టం, ఎర్రజెండా అంటేనే కన్నీళ్లు ఎర్రజెండా ఆశయాన్ని ముందుకు తీసుకుపోవుట్లో చాగంటి మైసమ్మ కుటుంబం ముందుందన్నారు. తన భర్త చాగంటి ముత్తయ్యను ట్రాక్టర్ యూనియన్ నాయకునిగా తయారు చేసిందన్నారు. మైసమ్మ ఆశయాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన కర్తవ్యం మన అందరిపై ఉందని అన్నారు. స్థానిక వార్డు కౌన్సిలర్ సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్నపు సోమయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ సీపీఎం పార్టీని ఈ ప్రాంతంలో బలోపేతం చేయడానికి మైసమ్మ కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, కుర్ర మహేష్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గాడిపెల్లి ప్రమీల, పార్టీ పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి, చీపిరి యాకయ్య, రావుల రాజు, పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరికుంట్ల నాగన్న, చాగంటి భాగ్యమ్మ, తోట శ్రీనివాస్, ఎర్ర శ్రీనివాస్, స్థానిక శాఖ కార్యదర్శి బేతమల విజయలక్ష్మి, వీరనేని సుధాకర్, పూల సురేష్, బానోత్ ప్రకాష్, మచ్చ వెంకన్న, శాగంటి ముత్తయ్య కుమారుడు శాగాంటి ఉదయ్, వారి కుమార్తెలు ప్రియాంక, ప్రియలత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



ప్రజానాట్య మండలి రాష్ట్ర రాజకీయ తరగతులను జయప్రదం చేయాలి

- ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజానాట్యమండలి రాష్ట్ర రాజకీయ తరగతులను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ పిలుపు నిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పేరుమాల జగన్నాథం భవన్‌లో ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశం అలవాల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కట్ట నరసింహ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి రాజకీయ క్లాసులు మహబూబాబాద్ జిల్లా కొరవి మండలం తట్టుపల్లి గ్రామంలో జూన్ 5, 6, 7 తేదీలలో జరగనున్నాయని, వాటి జయప్రదం కోసం రాష్ట్ర నలుమూలల నుండి ప్రజా కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలనతో ప్రజల జీవన ప్రమాణాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాధత్తం చేశాయని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ముసుకు వినోద్ కుమార్, జిల్లా కార్యదర్శి నక్క సైదులు, జిల్లా కమిటీ సభ్యులు నూనె శ్రీనివాస్, కొమ్ము శ్రీనివాస్, మన్యం మల్లేష్, మహంకాళి హరిత, సయ్యద్ ఖాజా పాషా, నరేందర్, కొయ్యడ రామయ్య, జంగం ఉప్పలయ్య, నాగరాజు, బోర స్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి : కొత్తపల్లి రవి

నవతెలంగాణ-మహబూబాబాద్

గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజా పంద జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నేడు ప్రజాపంద పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల పేరుతో లబ్ధిదారులు ఎవ్వరికి కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు జరగలేదనే విషయాన్ని గుర్తించాలన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అమలు కావడం లేదని, గ్యాస్ సిలిండర్‌పై 500 సబ్సిడీ ఊసే లేదన్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానన్న హామీ వాగ్దానాల వరకే పరిమితమవుతుందని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అర్హులైన నిరుద్యోగులు అందరికీ నిరుద్యోగ భృతి వెంటనే ప్రారంభించాలని, ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న మూడున్నర లక్షల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు బిల్లా కంటి సూర్యం, బండపల్లి వెంకటేశ్వర్లు కందాల రంగయ్య, వెంకటేశ్వర్లు, బాలు, మధు, భాస్కర్, రమేష్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు

- క్యూ కట్టి ఓటు వేసిన ప్రముఖులు
- సొంత ఊరు చేరిన పట్టభద్రులు
- జిల్లాలో 69.52 శాతం పోలింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

నల్లగొండ ఖమ్మం వరంగల్ మండలి ఎన్నికల్లో ఓటు వేయడం కోసం ప్రజాప్రతినిధులు ప్రముఖులు క్యూ కట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 52 మంది అభ్యర్థులు ఉండగా ఓటు వేయడం కోసం మేధావులు, ప్రముఖులు, వికలాంగులు క్యూ కట్టి వచ్చి మరీ ఓటు వేశారు. ఎన్నికల సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో 18 మండలాలలో 36 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆధ్వర్యంలో బందోబస్తు మధ్య ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఒక ఎస్సై స్థాయి అధికారులను నియమించారు. ఎస్పీ జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలకు 500 దూరంలో 144 సెక్షన్ అమలు చేశారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, ఆయన సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ భూక్య ఉమా మహబూబాబాద్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ తేజవతి రామచంద్రనాయక్ మరిపెడలో ఓటు వేశారు. ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు దంపతులు మానుకోటలో ఓటు వేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మహబూబాబాద్‌లో ఓటు వేశారు. మహబూబాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ మరిపెడలో, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి సౌజన్య దంపతులు మానుకోటలో, ఎమ్మెల్సీ అభ్యర్థి భీమా నాయక్ సతి సమేతంగా కొరివిలో ఓటు వేశారు.

ఉపఎన్నికలో కాంగ్రెస్ దే విజయం : ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్

మరిపెడ : పట్టభద్రుల ఉప ఎన్నికలో కాంగ్రెస్ బలపర్చిన తీన్మార్ మల్లన్న తప్పక గెలుస్తారని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన ఎన్నికల సందర్భంగా మరిపెడ మండల కేంద్రంలోని సీతారాంపురం 162బూత్‌లో పట్టభద్రులు ఓటేశారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు అండగా నిలబడిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తీన్మార్ మల్లన్న అఖండ మెజార్టీతో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గెలవబోతున్నారని జోస్యం పలికారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులు, పట్టభద్రులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల అంతా దోచుకున్నారని, తీన్మార్ మల్లన్న గెలుపుతో కాంగ్రెస్‌కు మరింత బలం చేకూరనుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి చట్టసభల్లో తీన్మార్ మల్లన్నతోడై బీఆర్ఎస్ భరతం పడతారన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమన్నారు. ఆయనవెంట మండలాధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, నాయకులు గంధసిరి అంబరీష, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, షేక్ అఫ్జల్, అఫ్సర్, అజీజ్, గండి భద్రయ్య, సురేష్, కుడితి వెంకట్ రెడ్డి, దేవరశెట్టి లక్ష్మినారాయణ, పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, కందిబండ ప్రసాద్, లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రశ్నించే గొంతుక గెలుస్తోంది..

అనతి కాలంలోనే కాంగ్రెస్ ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిందని, ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ తరపున రాకేష్ రెడ్డి గెలిచి చట్టసభలో యువత పక్షాన ప్రశ్నించే గొంతుకగా పోరాడతారని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. సోమవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థిపై పట్టభద్రులు సుముఖంగా లేరని, పోరాట పటిమ కలిగి అత్యంత ఉన్నత విద్యను అభ్యసించిన రాకేష్ రెడ్డి బీఆర్ఎస్ తరపున విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామడుగు అచ్యుతరావు, కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, మునిసిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ సింధూర రవి, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, నాయకులు గందసిరి కృష్ణా, దిగజర్ల ముఖేష్, అజ్మీర రెడ్డి, భాస్కర్, మహిపాల్ రెడ్డి, రాంపెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ

మరిపెడ మండలంలో 4,018 ఓట్లు ఉన్నాయి. పట్టభద్రులు పోలింగ్ కేంద్రాలకు హాజరై బ్యాలెట్ పేపర్‌ను ఉపయోగించి ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ మరిపెడ పోలింగ్ కేంద్రాన్ని



మరిపెడలో...

సందర్శించి పోలింగ్ సరళినిపరిశీలించారు. మరిపెడ ఎస్ఐ తహర్ బాబా చిన్నగూడూరు ఎస్సై ఝాన్సీ ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ముగిసే సమయానికి ఆయా కేంద్రాల్లో 69శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.

కాంగ్రెస్‌ను పట్టభద్రులు నమ్మలేదు : నవీన్‌రావు

అనతి కాలంలోనే కాంగ్రెస్ ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిందని, ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ తరపున రాకేష్ రెడ్డి గెలిచి చట్టసభలో యువత పక్షాన ప్రశ్నించే గొంతుకగా పోరాడతారని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. సోమవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ ఇచ్చిన హామీలను పక్కన బెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి సరిగా నెరవేర్చని వారిని ప్రజలు ఓట్లతో బుద్ధి చెబుతారన్నారు. ఉప ఎన్నికల్లో తప్పకుండా బీఆర్ఎస్ గెలుపు సాధిస్తుందని, రానున్న కాలంలో ప్రజల, రైతులు, నిరుద్యోగుల కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందన్నారు. ఆయన వెంట జిల్లా నాయకులు రామడుగు అచ్యుతరావు, కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, నాయకులు గందసిరి కృష్ణా, దిగజర్ల ముఖేష్, అజ్మీర రెడ్డి, భాస్కర్, మహిపాల్ రెడ్డి, రాంపెల్లి రవి తదితరులు ఉన్నారు.

తొర్రూరు : తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రమైన తొరూరు హైస్కూల్లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైనప్పటికీ మందకోడిగా సాగింది. 11 గంటలకు పోలింగ్ ఊపందుకుంది. సాయంత్రం నాలుగు గంటలు దాటినప్పటికీ ఓటర్లు బారులు తీరి ఉండడంతో సమయం ముగిసినప్పటికీ పోలింగ్ కొనసాగుతుంది. డివిజన్లోని ఏడు మండలాల్లో 14 వేల 638 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు 15 పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. 91 మంది ఎన్నికల సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఐదు పోలింగ్ బూత్లలో మొత్తం 5,775 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 3,694 పురుషులు, 2,081 మంది మహిళలు ఉన్నారు. పోలింగ్ ఆలస్యంగా జరగడంతో గంటల తరబడి క్యూ లైన్‌లలో నిలబడి ఉండాల్సి వచ్చింది. పోలింగ్ అధికారులు, పోలీసు అధికారులు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరించడంతో ఓటర్లు కాసింత అసహనానికి లోనయ్యారు. ఓటు వేయడానికి వచ్చిన ఓటర్ల వాహనాలు పోలింగ్ కేంద్రమైన హై స్కూల్ ముందు పార్కింగ్ చేయడంతో అటు ప్రజలు, ఇటు వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు జరిగాయి. హై స్కూల్‌లోనే 170 పోలింగ్ బూతులో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క పట్టభద్రుడు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకోవాలని కోరారు.

బహిరంగంగా డబ్బుల పంపిణీ...
సోషల్ మీడియాలో చెక్కర్లు...

ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా సోమవారం పోలింగ్ జరుగుతుండగా తొర్రూరు పట్టణంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి ఇరు పార్టీలు పోటీపడ్డాయి. ఓటుకు రూ.500 చొప్పున ఇస్తుండడంతో ఓటర్లు కూడా ఎగబడ్డారు. డబ్బులు పంపిణీ చేస్తున్న స్థలంలో ఫోటోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. తమకేమీ పట్టనట్లు అధికారులు వ్యవహరించడంపట్ల ప్రజలు విస్తుపోయారు.

తొర్రూరులో 75 శాతం పోలింగ్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో సోమవారం తొర్రూరు హైస్కూల్లో నిర్వహించిన ఎన్నికల్లో 75.35 శాతం పోలింగ్ జరిగిందని అధికారులు తెలిపారు. తొర్రూరులో ఏర్పాటు చేసిన నాలుగు పోలింగ్ బూతులలో మొత్తం 4427 మంది పట్టభద్రులు ఉండగా 3336 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 170పోలింగ్ బూత్‌లో 1023 ఓటర్లలో 720 ఓట్లు, 171 పోలింగ్ బూత్‌లో 1162 మంది ఉండగా 876 ఓట్లు, 172 పోలింగ్ బూతులో 1173 మంది ఉండగా 886ఓట్లు, 173పోలింగ్ బూతులో 1069 ఓట్లకు 804 ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు.



తొర్రూరులో...

ఇనుగుర్తి : మండల కేంద్రంలో ని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో 193వ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం 680 ఓట్లకు గాను 510 మంది పట్టభద్రులు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో పురుషులు 360, మహిళలు 150 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 75 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.

బయ్యారం : మండలంలో పట్టభద్రులు 1725 ఓటర్లకు గాను రెండు పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహణ కొనసాగింది. మొత్తం 1725 ఓటర్లకు గాను 1215 ఓట్లు పోల్ కాగా మండలంలో పోలింగ్ శాతం 70.4 శాతం నమోదైంది.

ఏజెన్సీలో మండలాలలో ప్రశాంతంగా ఓటింగ్

గూడూరు : గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఏజెన్సీ మండలాల్లో వేరువేరుగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూతుల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గూడూరు మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర గూడూరు రెండు పోలింగ్‌స్టేషన్లలో 1938 ఓటర్లకు 1397 ఓటు హక్కు వినియోగించుకోగా 72.08 శాతం నమోదైంది. కొత్తగూడ మండలంలో 79 శాతం ఓట్లు పోలయ్యాయి. 1061 ఓటర్ల గాను 795 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. గంగారం మండలంలో 80 శాతం పోలయ్యాయి. 413 ఓటర్లకుగాను 330మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ బాబురావు, గూడూరులో ఎస్సై నరేష్, కొత్తగూడలో ఎస్సై దిలీప్, గంగారంలో రవికుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. గూడూరు పోలింగ్ కేంద్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, గూడూరు బీఆర్ఎస్ నాయకులు పోలింగ్ సరళిని పరిశీలించారు.

గార్లలో 69 శాతం ఓటింగ్ నమోదు

గార్ల : మండలంలో 69.21 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారి బాలరాజు తెలిపారు. మండలంలో మొత్తం 1946 మంది పట్టభద్రుల ఓటర్లకు గాను 1347 ఓట్లు నమోదయ్యాయని, వీరిలో 913 మంది పురుషులు, 434 మంది మహిళ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా డిఎస్పీ తిరుపతి రావు, గార్ల-బయ్యారం సిఐ రవికుమార్ తనిఖీ చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎస్సై జీనత్ కుమార్ అధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా, బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి నమోదు అవుతున్న ఓటింగ్ తీరును పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలో పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మిలు ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం : రామకృష్ణ

నెల్లికుదురు : మండల కేంద్రంలో 167, 168వ బూత్‌లలో 2014 ఓట్లకు 1418 ఓట్లు పోలవ్వగా 70.65 శాతం పోలింగ్ నమోదైనట్లు సెక్టోరియల్ ఆఫీసర్ రామకృష్ణ తెలిపారు. 167వ బూత్‌లో 1035 మందికి 749 మంది ఓట్లు వేయగా 168వ బూత్‌లో 979 మందికి గాను 669 మంది ఓటును వినియోగించుకున్నట్లు తెలిపారు. స్థానిక ఎస్సై కణుకుల క్రాంతి కిరణ్ తమ సిబ్బందితో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేశారు. ఓటింగ్ సరళిని కాంగ్రెస్ ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ భూక్య మురళి నాయక్, మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ పరిశీలించారు.

పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికలు జరిగేందుకు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఎన్నికల సరళిని పరిశీలించారు. పోలింగ్ పరిస్థితి ఎలా ఉందని సంబంధిత ఎస్సైని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట తొర్రూరు సిఐ సంజీవ, నెల్లికుదురు ఎస్సై కనుకుల రేవంత్ కిరణ్, సిబ్బంది శంకరయ్య అశోక్, వెంకటరెడ్డి ఉన్నారు.

పోటెత్తిన పట్టభద్రులు.. ఏర్పాట్లపై అసహనం

పెద్దవంగర : ఎమ్మెల్సీ ఉప ఎన్నిక మండలంలో సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. గతంలో కన్నా ఈ సారి పట్టభద్రులు పోటెత్తారు. యువ ఓటర్లలో ఎక్కువ ఉత్సాహం కనిపించింది. మండల వ్యాప్తంగా మొత్తం 74.18 పోలింగ్



ఇనుగుర్తిలో...



గూడురులో...



గార్లలో...



నెల్లికుదురులో...



పెద్దవంగరలో...



మహబూబాబాద్‌లో...

శాతం నమోదైంది. కొత్తగా ఓటర్లుగా నమోదైన పట్టభద్రులు ఓటు వేయడానికి పెద్ద సంఖ్యలో వచ్చారు. పోలింగ్ ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. బరిలో ఎక్కువ మంది ఉండటం.. బ్యాలెట్ పద్ధతి, జంబో బ్యాలెట్ పత్రాలు వినియోగించడంతో ఓటింగ్ చాలా ఆలస్యమైంది. దీనికి తోడు మండల పరిధిలోని 20 గ్రామాల్లో మొత్తం 1348 మంది ఓటర్లకు గాను అధికారులు ఒక్కటే పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఓటర్లు గంటల తరబడి క్యూలో నిల్చోవాల్సి వచ్చింది. పోలింగ్ ఏర్పాట్లపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని పట్టభద్రులు అసహనం వ్యక్తం చేశారు. 662 మంది పురుషులు, 338 మంది స్త్రీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా పోలింగ్ ముగియడానికి రెండు గంటల ముందు భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చారు. 4 గంటలకు పోలింగ్ కేంద్రం గేట్లు మూసివేశారు. అప్పటికే లోపల ఉన్నవారికి చిట్టీలు ఇచ్చారు. వీరంతా ఓట్లు వేసే సరికి సాయంత్రం 6 గంటలైంది. పోలింగ్ కేంద్రాన్ని తొర్రూరు సీఐ సంజీవ్ సందర్శించారు. ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

దంతాలపల్లిలో 73 శాతం పోలింగ్

దంతాలపల్లి : మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో సోమవారం 1352 ఓటర్లకు గాను ఒకే బూత్ ఏర్పాటు చేయడంతో సాయంత్రం వరకు ఓటు నమోదు మందకోడిగా కొనసాగింది. మండలంలోని పోలింగ్ కేంద్రంలో ఉదయం 8గంటల నుండి ప్రారంభమై సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగివలసి ఉండగా, మరో అరగంట సమయం పాటు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో పోలింగ్ 73శాతం నమోదయినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ అనంతరం పోలీసు భద్రత మధ్య బ్యాలెట్ బాక్సులు, ఇతరు ఎన్నికల సామగ్రిని ఎన్నికల అధికారులు, సిబ్బంది తొర్రూర్‌లోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలకు పంపించారు. అనంతరం నల్లగొండకి పంపించినట్లు అధికారులు తెలిపారు.

బద్ధకించిన పట్టభద్రులు..!

- మందకోడిగా ముందుకు సాగిన ఓటింగ్
- మహబూబాబాద్ జిల్లాలో 69.52 శాతం పోలింగ్
- అసెంబ్లీ, పార్లమెంట్‌తో పోలిస్తే తగ్గిన పోలింగ్ శాతం

నవతెలంగాణ-మహబూబాబాద్


విద్యావంతుల సభకు విద్యావంతలను పంపడానికి ఓటు వేయడానికి విద్యావంతులు బద్ధకించారు. తమకు రాజ్యాంగం ఇచ్చిన అమూల్యమైన ఓటు వినియోగించు కోవడానికి పట్టభద్రులు ముందుకు రాలేదు. ఒక విధంగా చెప్పాలంటే జిల్లాలో పట్టభద్రులు బద్ధకించారు. ఆ ఎవరు పోతారులే అని ఒకరు... దూర ప్రాంతాల్లో ఉన్నవారు... మరొకరు ఉద్యోగం వదిలి రాలేక... మరి కొందరు పట్టణాల్లో కోచింగ్ సెంటర్‌లో ఉన్న... ఇంకొంతమంది ఇలా పలు రకాలుగా వివిధ ప్రాంతా ల్లో ఉన్న పట్టభద్రులు ఓటు వేయడానికి ముందుకు రాలేదు. అంతేగాక ఉద్యోగులు కూడా ఎక్కువ సంఖ్యలో ఓటు వేయడానికి వచ్చినట్లుగా కనిపించలేదు. తెలంగాణ ఉద్యమంలో ఇంటింటి నుంచి కదిలి వచ్చిన యువత రాజ్యాంగ రక్షణలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికలో స్ఫూర్తి చాటలేదని విమర్శ వినిపిస్తుంది. సార్వత్రిక ఎన్నికల్లో నిరక్షరాస్యులు, వృద్ధులు పోటీపడి ఓటు వేయగా విద్యావంతుల ఎన్నికల్లో విద్యావంతులు ముందుకు రాకపోవడం పలు విమర్శలకు దారితీస్తుంది. మహబూబాబాద్ జిల్లాలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ మందకోడిగానే సాగిందని చెప్పక తప్పదు.

సాయంత్రం నాలుగు గంటల వరకు 69.52 పోలింగ్ నమోదు అయింది. జిల్లాలో మొత్తం 34,933 మంది ఓటర్లు ఉండగా 24285 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 10650 మంది ఓటర్లు ఓటు వేయడానికి ముందుకు రాలేదు. అందులో 22948 మంది పురుషులకు 15850 మంది ఓటు వేయగా 7098 మంది ఓటు వేయలేదు. కాగా 11985మంది మహిళల గాను 8435 మంది ఓటు వేయగా 3550 మంది మహిళలు ఓటు వేయలేదు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే పోలింగ్ శాతం గణనీయంగా తగ్గిందని చెప్పక తప్పదు. అసెంబ్లీ ఎన్నికలు మహబూబాబాద్ జిల్లాలో 75 శాతం పోలింగ్ నమోదు కాగా పార్లమెంటు ఎన్నికల్లో 71.85 పోలింగ్ నమోదు కాగా మేధావుల ఎన్నికలలో కేవలం 69.52 మాత్రమే ఓటింగ్ నమోదయింది. ఈ లెక్కన పట్టభద్రులు, విద్యావంతులు, మేధావులుగా సమాజంలో చలామణి అవుతున్న యువత ఓటువేయకపోవడం శోచనీయమని రాజకీయవిశ్లేషకులు అంటున్నారు. ఈ పట్టభద్రుల ఎన్నికల్లో యువత అభ్యర్థులపై భారీ ఎత్తున ఆశలు పెట్టుకున్నట్లుగా ప్రచారం జరిగింది. ఎన్నికలలో ఓటింగ్ చేయడానికి నిరుద్యోగులు, వృద్ధులు, వికలాంగులు ఎక్కువ సంఖ్యలో కలిసి రాగా ఉద్యోగస్తుల సంఖ్య తక్కువగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. సార్వత్రిక ఎన్నికల మాదిరిగా రాజకీయ పార్టీలు విస్తృత ప్రచార నిర్వహించకపోవడం కూడా ఒక కారణం కావచ్చు. అంతేగాక నిరుద్యోగ అభ్యర్థులు ఆశలను అభ్యర్థులు తీర్చలేదని ఆర్థిక సహాయం చేయలేదని ప్రచారం కూడా ఉంది. ఏది ఏమైనప్పటికీ పట్టభద్రులు ఓటు వేయడానికి ముందుకు రాకపోవడం పట్ల పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.



నవతెలంగాణ
5
జయశంకర్ ములుగు - భూపాలపల్లి
మంగళవారం మే 28, 2024 www.navatelangana.com

మరుగుదొడ్డి గుంతలో పడి ఎద్దు మృత్యువాత



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని బసవ రాజుపల్లి గ్రామంలో మిట్ట కుమార స్వామికి చెందిన ఎద్దు మరుగుదొడ్డి గుంతలో పడి మృత్యువాతపడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. బాధితుడు కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన అంబటి రాజు మరుగుదొడ్డి కోసం గుంత తీశాడు. అందులో రింగులు వేయకపోవడంతో ఆ గుంత అలాగే ఉంది. అటుగా వెళ్లిన ఎద్దు ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందినట్లు తెలిపారు. ఎద్దు విలువ సుమారు రూ.55వేలు ఉంటుందని, తనను ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

పోలీసుల ఆధ్వర్యంలో కల్వర్టు తనిఖీలు



నవతెలంగాణ-మహదేవపూర్

కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మహదేవపూర్ సీఐ రాజేశ్వరావు, ఎస్సై పవన్‌కుమార్ ఆధ్వ ర్యంలో సోమవారం సీఆర్పీఎఫ్ సివిల్ పోలీసులు పెద్దంపేట నుండి మహదేవ పూర్ వరకు కల్వర్టుల తనిఖీ చేపట్టారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు తెలంగాణ ప్రాంతంలో మావోయిస్టుల ప్రభావం ఎక్కువ ఉండడంతో మావోయి స్టులు తెలంగాణకు వచ్చి కల్వర్టుల కింద మందు పాత్రలు పెట్టారా.. అనే అనుమానంతో తనిఖీలు చేపట్టనట్టు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. అదే విధంగా నకిలీ విత్తనాలు, ఎరువులు మహారాష్ట్ర నుండి తెలంగాణకు, తెలంగాణ నుంచి మహారాష్ట్రకు నిషేధించారని, నిబందనలు ఉల్లంఘిస్తు తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

ఉదయం నుంచి క్యూ కట్టిన యువకులు పోలింగ్ సరలిని కలెక్టర్, ఎస్పీ పరిశీలన ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గంలో సోమవారం జరిగిన నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలో 69.16 శాతం పోలింగ్ జరిగింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. నియోజకవర్గం వ్యాప్తంగా 16 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 12535 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా, 8669మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 5446, మహిళలు 3223 మంది ఉన్నారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 69.16శాతం ఓటింగ్ నమోదైంది. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద టెంట్లు, కూలర్లు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల పరిధిలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలన

గణపురం : గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పరిశీలించారు. పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 17 గ్రామ పంచాయతీలకు చెందిన పట్ట భద్రులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ మంగీలాల్, ఎంపీడీవో భాస్కర్, తహసీల్దార్ మురళీధర్‌రావు ఉన్నారు.



తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ధీమా వ్యక్తం చేశారు సోమవారం జరిగిన వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నిక పోలింగ్ కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించి ఓటింగ్ సరళిని కాంగ్రెస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల తరుపున ప్రశ్నించే వ్యక్తి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని, భూపాలపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ మల్లన్నకు రాబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు.



ఓటు వజ్రాయుధం : జిల్లా కలెక్టర్

ఓటు వజ్రాయుధమని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గంలో పలు మండలాలలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వెబ్ కాస్టింగ్ చేసినట్టు చెప్పారు. కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షణ చేశామన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుమని అంతటి ప్రాధాన్యత కలిగిన ఓటును తప్పని సరిగా వినియోగం చుకోవాలని కోరారు. ఆయనవెంట ఆర్డీఓ మంగీలాల్, తహసీల్దార్లు, తదితరులు ఉన్నారు.



పోలింగ్ సరళిని ఎస్పీ కిరణ్ ఖరే పరిశీలన

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పరిశీలించారు. అక్కడ పోలింగ్ విధులు నిర్వర్తిస్తున్న పోలిసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ కొనసాగినట్టు చెప్పారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు





వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలల్లో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలోని 216 పోలింగ్ బూత్‌లో తెలంగాణ రాష్ట్ర మాజీ కార్పోరేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కేలిరెడ్డి వాసుదేవ రెడ్డి, ఆయన సతీమణి రమ్యతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పరకాల వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాడ రఘునాథరెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి గుగులోత్ సంతోష్ నాయక్ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పోలింగ్ కేంద్రం - 213లో జిల్లా అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.



ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్

చిట్యాల :

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎటువంటి ఆటంకాలు లేకుండా పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన 218, 219 పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సందర్శించి ఓటు నమోదు సరళని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఎస్పి సంపత్‌రావు, సీఐ మల్లేష్ యాదవ్, ఎస్సై శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరిగింది. పోలింగ్ కేంద్రాల ఆవరణలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి ఓటు నమోదు సరళిని పరిశీలించారు. మండలంలో 1558 ఓటర్లకు గాను 1152 పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకుని 73.9శాతంతో పోలింగ్ నమోదు చేసుకున్నట్లు తహసీల్దార్ మోయిద్దీన్ తెలిపారు.

కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం



జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా వ్యాప్తంగా 9మండలాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు సోమవారం కట్టుదిట్టమైనభద్రత నడుమ ప్రశాంతంగా ముగిసాయి. పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ సందర్శించారు. జిల్లాలో మొత్తం 17 పోలింగ్ కేంద్రాలు ఉండగా 13 అతి సమస్యత్మాకమైన కేంద్రాలు ఉన్నాయి. 1 మావోయిస్టు ప్రభావిత కేంద్రంగా పోలింగ్ జరగగా 300 మంది స్టాటిక్ బందోబస్త్‌తో పాటు రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ (సబ్-ఇన్‌స్పెక్టర్ ర్యాంక్ ఆఫీసర్ నేతత్వంలో), స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ (ఇన్‌స్పెక్టర్ ర్యాంక్ ఆఫీసర్ నేతత్వంలో), క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు హాజరయ్యేందుకు మోహరించారు. ప్రతి పోలిస్ స్టేషన్‌లో హిస్టరీ షీటర్లు, రౌడీషీటర్లు, ఎన్నికలకు సంబంధించిన సమస్యాత్మక వ్యక్తులను బైండోవర్ చేశామని ఎస్పీ అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల సరిహద్దుల వెంబడి స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు నిర్వహిస్తున్నామని, ఎన్నికలను సమర్థవంతంగా నిష్పక్షపాతంగా జరిగినట్టు తెలిపారు.



ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

వరంగల్ - ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం-195లో సామాన్యురాలిగా క్యూ లైన్‌లో నిలబడి ములుగు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు.



తాడ్వాయి : మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. వివిధ పార్టీలకు చెందిన పలువురు నేతలు, ఉద్యోగులు, పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం మందకొడిగా పోలింగ్ సాగినా..? మధ్యాహ్నం తర్వాత ఓటర్లు బారులు తీరారు. మండలంలో మొత్తం 694 పట్టభద్రుల ఓట్లకు గాను, 538 ఓట్లు పోలై 77.5 శాతం పోలింగ్ నమోదైంది. స్థానిక తహసీల్దార్ తోట రవీందర్ పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. శాంతిభద్రతలకు విగాథం కలగకుండా మద్యం దుకాణాలు బందు చేసి, పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించి స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఓటింగ్ అయిపోయేసేపు విధులు నిర్వహించారు. జూన్ 5న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

పోలింగ్ బూత్ వద్ద వైద్య శిబిరం

వాజేడు : పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు వేసేందుకు వచ్చిన పట్టభద్రులకు జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి కొమరం మహేందర్, హెల్త్ కోటిరెడ్డి, ఆశా కార్యకర్తలుశాంత కుమారి, లక్ష్మి, ఓటర్లు పాల్గొన్నారు.





పోలింగ్ కేంద్రాన్ని డీఎస్పి రవీందర్ పరిశీలన

గోవిందరావుపేట : పస్రా పోలిస్‌స్టేషన్ పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని సోమవారం ములుగు డీఎస్పీ ఎన్ రవీందర్ పరిశీలించారు. సీఐ వి శంకర్, ఎస్సై కమలాకర్‌తో కలిసి మండల కేంద్రం లోని పోలింగ్ కేంద్రం-199, 200ను పరిశీలించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా 144 సెక్షన్ విధించినట్లు డీఎస్పీ తెలిపారు.



ములుగు జిల్లాలో 74.54 శాతం పోలింగ్

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ ములుగు జిల్లాలో 74.54శాతంగా నమోదైందని, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలాత్రిపాఠి తెలిపారు. జిల్లా లో మొత్తం ఓటర్లు 10299 కి గాను 7677 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కున్నారని, వీరిలో 4975 మంది పురుషులు, 2702 మంది మహిళ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు.

పోలింగ్ బాక్సుల తరలింపు ప్రక్రియను కలెక్టర్ పరిశీలన

వరంగల్ - ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ బాక్సుల తరలింపు ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి పరిశీలించారు. సోమవారం ములుగు జిల్లాలో పోలింగ్ ముగిసిన అనంతరం ములుగు కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ నుండి పోలింగ్ బాక్సులు నల్గొండ జిల్లా కు తరలింపు ప్రక్రియను అదనపు కలెక్టర్(రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జీ, ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 17 పోలింగ్ కేంద్రాల పోలింగ్ బాక్సుల తరలింపు పకడ్బందీగా జరగాలని సూచించారు. పోలైన బ్యాలెట్ బాక్స్, బ్యాలెట్ పేపర్ అకౌంట్ ఫారం 16, పేపర్ సిల్ అకౌంట్, పిఒ డైరీ, పిఒ డిక్లరేషన్, జంబో బ్యాలెట్ బాక్స్ తాళాలు సరిగా ఉన్నాయా లేదా పరిశీలించిన అనంతరం ప్రత్యేక వాహనం ద్వారా నల్లగొండ కేంద్రానికి పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. డీఆర్‌డీఓ శ్రీనివాస్‌కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజకుమార్, తహసీల్ధార్ విజయభాస్కర్, ఎన్నికల తహసీల్ధార్ విజయ్ కుమార్, జయదేవ్ , ఇతర ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి

ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్

నవతెలంగాణ - ములుగు


లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన సకల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ అన్నారు. సోమవారం న్యూ ఢిల్లీ నుంచి ఎన్నికల కమిషనర్లు గ్యనేష్ కుమార్, డాక్టర్ సుక్‌భీర్‌సింగ్ సందుతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశం హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించారు. ములుగు జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ మాట్లాడుతూ జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు ప్రకటించే కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ కేంద్రంలో ఫలితాలు వెలువడించేందుకు మీడియాకు ప్రత్యేక పాయింట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు ప్రత్యేక కౌంటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్ కు ఈవీఎం యంత్రాల తరలింపునకు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్‌ల ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేక టేబుల్ ఏర్పాటు చేయాలని, వీవీ ప్యాట్ లెక్కింపుపకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్లో అవసరమైన కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక బృందాలను నియమించాలని అన్నారు. కౌంటింగ్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డీటీ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-వాజేడు

వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం డీఎంహెచ్‌ఓ అల్లెం అప్పయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యశాఖ మంత్రి దామోదర నరసింహరావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా, విద్యుత్ సమస్యలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై డీఎంహెచ్‌ఓలకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌ఓ సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని రెండు ఇన్వర్టర్‌ల పనితీరుపై వైద్యాధికారి మహేందర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సుధాకర్, ఫార్మాసిస్ట్, స్టాఫ్ నర్సులు, తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలను 'అధికారుల' పరిశీలన



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షంతో దెబ్బతిన్న వరి పంటలను, వరి ధాన్యాన్ని సోమవారం కేంద్ర ఆహార, పౌరసరఫరాల మంత్రిత్వశాఖ అధికారులు పరిశీలించారు. 15 రోజులుగా భారీ వర్షాలు కురిసి చేతికి అందే దశలో పంట నష్టం జరిగిన విషయం తెలిసిందే. కాగా ఆ పంటలను పరిశీలించేందుకు కేంద్ర ఆహార పౌరసరఫరాల మంత్రిత్వ శాఖ సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ వాసుదేవ్, భారత ఆహార సంస్థ మేనేజర్ దీప్తా నాయక్, డీసీఎస్ఓ నర్సింగరావు, బీఎం రాఘవేంద్ర, గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్‌తో కలిసి పంటలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దెబ్బతిన్న వరి పంటలు, మొలకెత్తిన వారి ధాన్యం, కల్లాల వద్ద తడిసిన వరి ధాన్యం పరిశీలించి నివేదికను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు : డీఎస్పీ

నవతెలంగాణ-చిట్యాల

నకిలీ విత్తనాలు అమ్మినా, అధిక రేట్లకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు హెచ్చరించారు. సోమవారం మండలంలోని చల్లగరిగ గ్రామంలో ఫర్టిలైజర్ షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. గడువు ముగిసిన విత్తనాలు, లేబుల్స్ లేనివి, లూజ్ విత్తనాలు, నిలువ ఉంచిన విత్తనాలు అమ్మినా చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ ఆక్ట్ నమోదు చేస్తామని అన్నారు. రైతులు తప్పనిసరిగా విత్తనాలను కొన్న వెంటనే బిల్లు తీసుకోవాలని, అధిక రేట్లకు విత్తనాలు అమ్మినా.. ఇతర సమాచారం ఉంటే డయల్ 100 ద్వారాగానీ, స్థానిక పోలిస్‌స్టేషన్‌లో గాని సమాచారం ఇస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ మల్లేశ్ యాదవ్, ఎస్ఐ శ్రావణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


కెనరా బ్యాంకులో బంగారం మాయం

ఖాతాదారులు ఆందోళన చెందవద్దు

రీజనల్ డీజీఎం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రాజుపేట కెనరా బ్యాంకులో అప్రైజర్ చేతివాటం మూలంగా ఖాతాదారుల బంగారం మాయమయ్యింది. ఈ విషయం ఆ నోటా ఈ నోటా మండల వ్యాప్తంగా వ్యాపించడంతో బ్యాంకులో బంగారం పెట్టిన ఖాతాదారులు పెద్ద ఎత్తున బ్యాంక్‌కు చేరుకుని ఆందోళన చేపట్టారు. తమ బంగారం తమకు చూపించాలని బ్యాంక్ అధికారులను నిలదీశారు. కాగా అప్పటికే విషయం తెలుసుకున్న కెనరా బ్యాంక్ రీజనల్ డీజీఎం శ్రీనివాసరావు, వరంగల్ ఏజీఎం స్పందించి సోమవారం రాజుపేట కెనరా బ్యాంకుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. బ్యాంకు లావాదేవీలను పరిశీలించామని, బంగారం మాయమైన విషయంలో విచారణ చేపట్టినట్లు తెలిపారు. బ్యాంకులో 3 వేల బంగారం ప్యాకెట్లకు గాను 27 ప్యాకెట్లు మాయమైనట్లు గుర్తించామని అన్నారు. వాటి బరువు సుమారు 2కేజీలకు పైగా ఉంటుందని సుమారు కోటి 50 లక్షల వరకు విలు చేస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు. బ్యాంకు నియమ నిభందనల మేరకు నియమించిన గోల్డ్ అప్రైజర్ బ్యాంకు సిబ్బందిని నమ్మించి మోసం చేశాడని తెలిపాడు. ఇందులో బ్యాంకు సిబ్బంది ప్రమేయం కూడా ఉన్నట్లు అనుమానం ఉందని, బ్యాంకులో పని చేస్తున్న సిబ్బంది స్థానంలో కొత్త సిబ్బందిని నియమించి ఖాతాదారులకు సేవలందించనున్నట్లు తెలిపారు. కాగా బ్యాంకులో జరిగిన గోల్డ్ మాయంపై ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కెనరా బ్యాంకు జాతీయ బ్యాంకు కాబట్టి నష్టపోయిన ఖాతాదారులకు వెంటనే బంగారం రీయింబర్స్ మెంట్ చేస్తామని తెలిపారు. బ్యాంకు పని దినాలు రెగ్యులర్‌గా ఉంటాయని మాయమైన బంగారం ఖాతాదారులను గుర్తించే పనిలో సిబ్బంది ఉన్నారని, త్వరలోనే ఖాతాదారులను గుర్తించి వారికి బంగారం కావాలంటే బంగారం డబ్బు కావాలంటే డబ్బు రీయంబర్స్‌మెంట్ చేయడానికి తాము సిద్దంగా ఉన్నట్లు భరోసా ఇచ్చారు. దీంతో ఆందోళనలో ఉన్న ఖాతాదారులు శాంతించారు. ఉదయం పెద్దయెత్తున ఖాతాదారులు బ్యాంక్‌కు చేరుకున్నారన్న విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై గోదరి రవికుమార్ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఖాతాదారులను శాంతింపచేసి అధికారులతో మాట్లాడించారు. బ్యాంకులో బంగారం మాయమైన విషయంలో అధికారులు ఈ నెల 22న కేసు నమోదు చేశారని, వారి పిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.



ఘనంగా చక్రస్నానం.. పోటెత్తిన యాత్రికులు

కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమాలు

నవతెలంగాణ-మంగపేట

తొమ్మిది రోజులగా అత్యంత వైభవంగా జరుగుతున్న మల్లూరు హేమాచలా క్షేత్ర బ్రహ్మోత్సవాల్లో మరో ప్రధాన ఘట్టం సోమవారం ఆవిష్కృతమైంది. బ్రహ్మోత్సవాలు చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో కళ్యాణం తర్వాత అంతే ప్రధానమైన చక్రస్నానం కార్యక్రమాన్ని భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ పురోహితులు అమరవాది కష్ణమాచార్యుల బృంద రుత్వికులు వైభవోపేతంగా నిర్వహించారు. సోమవారం ఆలయంలోని మూలవిరాట్ లక్ష్మీ నరసింహస్వామికి పూజలు చేశారు. లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాన్ని కళ్యాణ మండపం నుంచి పల్లకిలో ఊరేగిస్తూ చింతామణి జలపాతం వద్దకు తీసుకొచ్చి చక్రస్నానం చేయించారు. ఈ ఘట్టాన్ని వీక్షించేందుకు సమీప గ్రామ ప్రజలతో పాటు రాష్ట్ర నలువైపుల నుంచి యాత్రికులు తరలొచ్చి మొక్కులు చెల్లించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నారు. సోమవారం మండలంలోని కొత్తపేట గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఇన్‌చార్జి కార్యనిర్వహణాధికారి శనిగల మహేష్, అర్చకులు రాజశేఖర్ శర్మ కైంకర్యం రాఘవాచారి పవన్ కుమారాచార్యులు వెంకట నారాయణశర్మ, ఈశ్వర్ చంద్‌శర్మ, జూనియర్ అసిస్టెంట్ సీతారాములు, రికార్డు అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, శేషు, గణేష్, అజయ్, అన్నదాతలు గోనె మధు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.





బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మహాదేవపూర్



కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తలారి చంద్రయ్య దశదిన కార్యక్రమం సోమవారం జరిగింది. ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, యువ నాయకులు శ్రీను బాబు ఆదేశాల మేరకు సూరారం గ్రా మశాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు మడక ప్రతాపరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, సీనియర్ నాయకులు చిన్నోళ్ల రాములు, ముల్కల శ్రీనివాస్, నాగుల బాపు, వోడేటి లచ్చిరెడ్డి, బండం శ్రీనివాస్, గోల్కొండ రాజయ్య, దుర్గం విశాక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహం చూపని మహిళా పట్టభద్రులు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలంలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. జడ్పీఎస్ఎస్ పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాన్ని భూపాలపల్లి డిఎస్‌పి సంపత్‌రావు పరిశీలించారు. మండలంలో పట్టభద్రుల ఓట్లు 1781 ఉండగా 1325 మంది ఓట్లు వేశారు. 17 గ్రామపంచాయతీలలో పురుష పట్టభద్రులు 883 ఉండగా మహిళలు 898 మంది పట్టబద్రులు ఉన్నారు. ఈ ఎన్నికల్లో మహిళ పట్టభద్రులు ఓట్లు వేసేందుకు ముందుకు రాలేకపోయారు. 839మంది పురుష పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోగా 486 మంది మహిళా పట్టభద్రులు ఓట్లు వేశారు. ఈ ఎన్నికలకు జెన్కో సీఈ సిద్దయ్య ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు





నవతెలంగాణ-గోవిందరావుపేట

వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసినట్లు తహసీల్దార్ సృజన్ కుమార్ తెలిపారు. పోలింగ్ కేంద్రం199-లో 738మంది ఓటర్లకు గాను 506మంది పట్టభద్రులు ఓటు హక్కు విని యోగించుకున్నారని తెలిపారు. వీరిలో పురుషులు 298 మహిళలు 208 మంది ఉన్నారని అన్నారు. పోలింగ్ స్టేషన్- 200లో 518 మంది ఓటర్లు ఉండగా 394 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. వీరిలో పురుషులు 280 మంది కాగా మహిళలు 114 మంది ఉన్నారని అన్నారు. మొత్తం మండలంలో 71.65శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. పోలింగ్ నిర్వహణలో ఆర్ ఐలు రాజేందర్, సుధాకర్, సిబ్బంది శ్రమించి పనిచేశారని అన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన పోలింగ్ సిబ్బంది కి అన్ని సదుపాయాలు కలిమ్పంచినట్టు చెప్పారు.

ఓటింగ్ సరళిని పరిశీలించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మరి లక్ష్మణ్ బాబు

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ సరళిని టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు సోమవారం మండల కేంద్రంలో పరిశీలించారు. ఓటింగ్ చేసిన ఓటర్ల స్పందన చూసి లక్ష్మణ్ బాబు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో లక్ష్మణ్‌బాబు మాట్లాడుతూ ఖమ్మం - నల్గొండ - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఏనుగుల రాకేష్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుస్తారని అన్నారు. జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు ఎంపీపీ సూరి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లాకా వత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో రాకేష్ రెడ్డి గెలుపు కోసం చేసిన కృషిని అభినందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. మండల కేంద్రంలో ఓటింగ్ సరళి ఓటర్ల నాడి, ఓటర్ల వాయిస్ రాకేష్ రెడ్డికి అనుకూలంగా రావడంతో బీఆర్ఎస్ శ్రేణులు జోష్‌తో ఉన్నారు.



మంగపేట : సోమవారం పట్టభద్రుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రమైన మంగపేటతో పాటు రాజుపేటలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు సజావుగా సాగాయి. మండలంలో ఓటు కలిగిన విద్యావంతుల్లో సుమారు 71 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాల వద్ద ఎస్సై గోదరి రవికుమార్ ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపట్టారు.



ఫుల్ జోష్‌లో బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సోమవారం పోలింగ్ కేంద్రాల సమీపంలో మండల బీఆర్ఎస్ శ్రేణులు ఫుల్ జోష్ లో కనిపించారు. ఓటింగ్ సరళి పరిశీలించేందుకు ములుగు నుండి వచ్చిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్ తో కలిసి స్థానిక నాయకులు ఉత్సాహంతో ఉన్నారు. తమ టీం వర్క్ ఫలించిందని, రూలింగ్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టి ఓటింగ్ సరళిని తమ వైపు తిప్పుకోవడంలో సక్సెస్ సాధించినట్లు తెలిపారు. ప్రతి ఓటరు రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేశామని చెబుతున్నారని వారు అన్నారు. ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు, ఆ పార్టీ మండల అధ్యక్షుడు లాకావత్తు నరసింహ నాయక్, ఎంపీటీసీ లావుడియా రామచందర్, మాజీ సర్పంచులు భూఖ్యమోహన్ రాథోడ్ లావుడియా స్వాతి వాగ నాయక్ వారి సభ్యులతో కలిసి రాకేష్ రెడ్డి గెలిచినంత సంబరాలు జరుపుకున్నారు.

ప్రయివేటు పాఠశాలలో అధిక ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా అనేక ప్రైవేటు పాఠశాలలు సంపాదన కొరకే కొనసాగుతున్నాయన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లలను ఆకర్షించే విధంగా కాన్వాసింగ్ చేసి పాఠశాలలో చేరిన తర్వాత అనవసరమైన పేర్ల మీద ఫీజులు తీసుకుంటూ దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యా చట్టానికి వ్యతిరేకంగా పాఠశాలలను నడిపిస్తూ ఏమి లేకున్నా అన్ని సదుపాయాలు ఉన్నాయంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలు ప్రారంభం కాకపోయినా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు చేస్తూ పేద ప్రజల పిల్లల్ని పాఠశాలలలో చేర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వ అధికారులు ఈ విషయంపై పట్టనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో అర్బన్ రూరల్ పద్ధతులలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకొచ్చి విద్యా హక్కు చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు 25శాతం రిజర్వేషన్ కల్పించాల్సి ఉందన్నారు. అధికారులు దృష్టి సారించకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రభుత్వ విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి ఉందని ఆరోపించారు. తక్షణమే ప్రచారం నిర్వహిస్తున్న పాఠశాలల పై తక్షణ చర్యలు తీసుకొని ప్రభుత్వ నిబంధనలకు ప్లే గ్రౌండ్ కనీస మౌలిక వసతులు లేని ప్రైవేటు పాఠశాలలపై సమగ్ర విచారణ జరిపి మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉదతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు రజిత, జిల్లా కమిటీ సభ్యురాలు జ్ఞానేశ్వరి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీధర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఆర్మీ మేజర్

నవతెలంగాణ-రేగొండ



వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా సోమవారం రేగొండ మండల కేంద్రంలో జరిగిన పోలింగ్‌లో రేగొండ మండలంలోని రేపాక గ్రామానికి చెందిన ఆర్మీ మేజర్ వంగపల్లి శంకర్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ జమ్ము కాశ్మీర్లో ఆర్మీ మేజర్‌గా పనిచేస్తున్న శంకర్ రాజ్యాంగ బద్ధంగా జరుగుతున్న ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగిం చుకోవడం చట్టబద్ధమైన హక్కు అని అన్నారు. పౌరులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

అక్రమ రవాణాను అరికట్టి పోలీసులకు సహకరించాలి

ఎస్సై పవన్ కుమార్

నవతెలంగాణ-మహాదేవపూర్

సరిహద్దు ప్రాంతాల నుండి అక్రమ రవాణాలను అరికట్టి పోలీసులకు సహకరించాలని ఎస్సై పవన్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మత్స్యకారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నది తీర ప్రాంతాల నుండి అక్రమాలకు పాల్పడుతూ మద్యం మత్తు పదార్థాలను అక్రమంగా తరలించే వారికి సహకరించవద్దని అన్నారు. మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని అన్నారు. ఎవరైనా గోదావరి తీర ప్రాంతం నుండి అక్రమ రవాణాకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై-2 చక్రపాణి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



తునికాకు కూలికి పాముకాటు... పట్టించుకోని అటవీశాఖ

రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

తుడుం దెబ్బ జిల్లా కార్యనిర్వాణా అధ్యక్షులు ఎట్టి ప్రకాష్

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన ఎట్టి కళ్యాణ్ అనే ఆదివాసీ కూలి సోమవారం తునికాకు కోస్తున్న క్రమంలో పాము కాటుకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఫస్ట్ ఎయిడ్ చేసి తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎట్టి కల్యాణ్ చికిత్స పొందుతున్నాడు. కాగా పాము కాటుకు గురై తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం పొందుతున్న కళ్యాణ్‌కు 24 గంటలు కావస్తున్నా ఫారెస్ట్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని తుడుందెబ్బ ములుగు జిల్లా కార్య నిర్వహణా అధ్యక్షుడు ఎట్టి ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. పాముకాటుకురైన ఆదివాసి బిడ్డ పేదవాడని అతనికి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం ఆదుకోవాలని, రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఆర్థిక సాయం అందించి ఆదుకోండి

నవతెలంగాణ-మహాదేవపూర్



ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని మండలంలోని ఎన్కపల్లి గ్రామానికి చెందిన జిల్లారపు వెంకటస్వామి వేడుకున్నారు. తన కూతురు శ్రీవాణి అనారోగ్యంతో బాధపడుతుండగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స తీసుకుని తిరుగు ప్రయాణంలో ఆటోలో ఇంటికి వస్తుండగా కాటారం మండలం మేడిపల్లి వద్ద ఆదివారం సాయంత్రం అడవి పందులు ఆటోకు అడ్డు రావడంతో ఆటో బోల్తా పడి యువతి శ్రీవాణి తలకు బలమైన గాయాలయ్యాయి. దీంతో అపస్మారక స్థితిలో వెళ్ళిన శ్రీ వాణిని అత్యవసర చికిత్స నిమిత్తం హనుమకొండలోని చరణ్య ఆసుపత్రికి తరలించారు కడు పేద కుటుంబానికి చెందిన జల్లారపు వెంకటస్వామి తన కూతురు వైద్యానికి అయిన ఖర్చులు రూ.2లక్షలు అప్పుచేసి తీర్చినట్లు వెల్లడించారు. తన కూతురు వైద్యానికి ఆరోగ్యశ్రీ వర్తించలేదని ఆర్థిక పరిస్థితి బాగా లేనందున అప్పు తీర్చలేని పరిస్థితిలో ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశారు. దాతలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని వేడుకున్నారు. దాతలు 6303969202లో సంప్రదించాలని కోరారు. సోమవారం లోడి సంస్థ కోఆర్డినేటర్ మేకల మల్లేష్, మహిళా బ్యాంకు చైర్మన్, గౌడ సంఘం యూత్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు

రేషన్‌దారులకు మళ్ళీ 'అమ్మ హస్తం' అందేనా ?

ఆశగా ఎదురు ఎదురుచూస్తున్న లబ్దిదారులు

ప్రభుత్వ ప్రకటనతో కార్డుదారుల్లో హర్షం

నవతెలంగాణ-మల్హర్‌రావు

రేషన్ దుకాణాలు మళ్ళీ పూర్వ శోధనకు సంతరించుకొన్నాయా.? పేదలకు నిత్యావసర సరుకుల భారం తప్పనుందా ? ప్రభుత్వ ప్రకటలో అదే నిజమని పిస్తోంది. వీలైనంత త్వరగా రేషన్ దుకాణాల్లో సరుకులు పెంచుతామని ఇటీవల సీఎం రేవంత్ ప్రభుత్వం ప్రకటించిన విషయం విదితమే.మళ్ళీ అమ్మహస్తం తెరపైకి వచ్చింది. పదేళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అమ్మహస్తం పథకం కింద 9రకాల సరుకులను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. దీంతో కార్డు దారులకు ప్రయోజనం చేకూరనుండగా డీలర్లు, హమాలీలకు ఉపాధి దొరకనుంది.

పదేళ్ల క్రితం తొమ్మిది రకాల సరుకులు ఇవ్వగా ఒక్కొక్క సరుకును కోత పెడుతుండటంతో నిరుపేద కుటుంబాలపై నెలకు రూ.1.64 కోట్ల భారం పడుతుండగా ఏటా రూ.64 లక్షలు లబ్దిదారులు అదనంగా ఖర్చు చేస్తున్నారు. గతంలో రేషన్ దుకాణాలను మినీ సూపర్ మార్కెట్లుగా మారుస్తామని చెప్పగా ప్రస్తుతం ప్రభుత్వం మారడం సరుకుల సంఖ్యను పెంచుతామని ప్రకటించడంతో ఆశలు రేకెత్తుతున్నాయి. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి ప్రభుత్వ పరంగా నిత్యావసర సరుకులు ఇవ్వాలనే లక్ష్యంతో 1975-80 కాలంలో చౌకధర దుకాణాలను తెరపైకి తెచ్చారు.అప్పటి నుంచి పేదల నిత్యావసర వస్తువులను చేర్చుతూ పంపిణీ చేసేది.పండుగలు వచ్చినప్పుడు కోటా పెంచడం జరిగేది. సామాన్యులకు భారం కాకూడదనే భావనతో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.185కె 9 రకాల సరుకులు పంపిణీ చేసింది.2014 వరకు ఒడిదోడుకుల మధ్య ఈవిధానం సాగగా ప్రస్తుతం పరిస్థితి డోలయానంలో పడింది. గతంలో ప్రతి కార్డుదారుడుకు అరకిలో చొప్పున చక్కెర,కిలో కందిపప్పు,రెండు కిలోల గోధుమలు,గొడుమపిండి,పసుపు,ఉప్పు,కారం,చింతపండు ఇచ్చేవారు.

ప్రస్తుతం రెండే సరుకులు...

లబ్దిదారులకు సరుకుల సంఖ్య ఏటేటా తగ్గడం ఆందోళనకు గురిచేస్తోంది. తొలుత పామాయిల్, తదుపరి కందిపప్పు,అనంతరం గోధుమలు,ప్రస్తుతం చక్కెర సరుకులకు మంగళం పాడడంతో ఇక రేషన్ దుకాణాలు ఎందుకన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. మండలంలో 8,906 రేషన్ కార్డులు,24,709 లబ్దిదారులు ఉన్నారు. ఇందులో ఆహార భద్రత కార్డులు 7,521, అంత్యోదయ కార్డులు 13,85 ఉన్నాయి.ప్రతి నెల 3,99,035 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా అవుతుండగా కేవలం అంత్యోదయ,అన్నపూర్ణ కార్డుదారులకు చక్కెర పంపిణీ చేస్తున్నారు.

డీలర్లకు ఉపాధి దెబ్బ.....

వాస్తవానికి నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న క్రమంలో రేషన్



రేషన్ దునకాలు	19
మొత్తం కార్డులు	8,906
ఆహారభద్రత కార్డులు	7,521
అంత్యోదయ కార్డులు	1,385
అన్నపూర్ణ కార్డులు	70
తక్కువ సరుకులతో నెలకు భారం	రూ.1.64 కోట్లు
నెలల సరఫరా అవుతున్న బియ్యం	3,99,035 మెట్రిక్ టన్నులు

దుకాణాల్లో అవసరమున్న సరుకులు అందుబాటులో ఉండాల్సి ఉండగా తదనుగుణంగా చర్యలు కరువైయ్యాయి. 1884లో నిర్ణయించిన కమిషన్ నేటికి కొనసాగుతుండగా ప్రస్తుతం వస్తున్న సరుకులతో క్వింటాలు బియ్యాన్ని ఇచ్చేది రూ.75,ఖాళీ సంచులతో మంరో రూ.1800 వస్తుండగా నెలకు ఒక డీలర్ కు సగటున వచ్చే ఆదాయం అరలోరే.అద్దె, ఇతరాత్ర ఖర్చులు పెరుగుతుండగా మిగిలేది శూన్యం. ప్రభుత్వ ప్రకటనతో మళ్ళీ పాత రోజులు వస్థాయని ఉపాధి మెండుగా ఉంటుందని డీలర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సరుకులు అందించాలి

- అక్కల బాపు ప్రజా సంఘాల నాయకుడు

గతంలో కాంగ్రెస్ తొమ్మిది రకాల సరుకులు అందించింది. దీంతో చాలామంది పేదలు తక్కువ ధరకు సరుకులు పొందారు.ప్రస్తుతం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.ప్రభుత్వం స్పందించి మళ్ళీ అమ్మహస్తం పున ప్రారంభించాలి.



కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

టీఎస్ యుఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతాల రాజ్ భవన్‌లో సోమవారం నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో కార్మిక సమస్యలపై పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా గట్టయ్య మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రంలో కార్మికుల బ్రతుకులు బాగుపడతాయని , ఓపెన్ కాస్టులు రద్దయి భూగర్భగనులు పెరిగి యువకులకు ఉపాధి దొరుకుతుంది, పర్యావరణం రక్షించబడుతుందని కార్మిక వర్గం కేసీఆర్‌కు మద్దతు తెలిపి గద్దెనెక్కించిదని అన్నారు. కానీ, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కార్మికులకు ఒరగబెట్టిందేమీ లేదని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ తో విసుగెత్తిన కార్మికులు అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ కు మద్దతు తెలిపారని, కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక హామీలు నెరవేర్చకపోతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా చేసిన తీర్మానాల్లో భాగంగా మన రాష్ట్రంలో బొగ్గు బ్లాకులు మనకే దక్కాలని, సింగరేణిలో ఓపెన్ కాస్ట్ విధానం రద్దు చేసి భూగర్భగనులే తవ్వాలని, ప్రభుత్వ విద్యుత్ సంస్థల నుండి రావాల్సిన 25 వేల కోట్ల రూపాయల బకాయిలు సింగరేణికి వెంటనే చెల్లించాలని, ప్రతి సింగరేణి కార్మికునికి 300 గజాల ఇంటి స్థలం, 20 లక్షల రూపాయల వడ్డీ లేని రుణం ఇవ్వాలని, ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని, సింగరేణి కార్మికులకు ప్రత్యేకించి ఆర్టీసీ తరహాలో హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని, అసంఘటిత కార్మికులను పర్మినెంట్ చేసి, వారికి హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, తదిర అంశాలపై పలు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరటి రాజన్న, నాయకులు దేవి సత్యం, వెంగళ కనకయ్య, జైపాల్ సింగ్, శ్రీహరి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నందమూరి తారకరామారావు 101వ జయంతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో కమ్మ సంఘం కళ్యాణ మండపంలో నేడు (మంగళవారం) మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ పార్టీ కన్వీనర్ నర్రా శివాజీ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో శివాజీ మాట్లాడుతూ మహానటుడు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు కళ్యాణ మండపంలో భారీ కేక్ కట్ చేయడంతో పాటు రామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుందని అన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల వాసులంతా అన్నదాన కార్యక్రమానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

ఎర్ర చెరువు కాలువలు కబ్జా...

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలో ఎర్ర చెరువు నుండి మందర చెరువు వరకు పూర్వం నుండి ప్రధానమైన కాల్వలను కొందరు వారి వారి భూములను కాపాడుకోవడానికి కాల్వలను సైతం కబ్జా చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో ఇదివరకు ఎర్ర చెరువు కాలువలను ఉపాధి హామీ కింద పూడికలు తీసేవారని, కనీసం ఇప్పుడు వాటి జాడే లేకపోవడం విడ్డూరమన్నారు. భవిష్యత్తులో కాలువలు కబ్జా చేస్తే వర్షాకాలం ముంపు పొంచి ఉండే అవకాశాలు లేక పోలేవని అన్నారు. ప్రభుత్వ అధికారులు వీటిపై విచారణ చేసి ఎర్ర చెరువు కాలువలను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు . లేదంటే రానున్న వర్షాకాలం మండల వాసులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఎర్ర చెరువు మత్తడి పారినప్పుడు వాటి వరద ఇటు నుండి పోవడానికి ఆస్కారం లేకుండా కాల్వలను పూర్తిగా కబ్జా చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రైతాంగానికి ఈ ప్రాంత వాసులకు ఇబ్బందికర పరిస్థితులు లేకుండా చూడాలని గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. కొందరిపై చర్యలు తీసుకునే క్రమంలో రాజకీయ నాయకులు జోక్యం చేసుకొని వారిని కాపాడారని ఆరోపించారు. ఇప్పుడున్న అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.